**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 30-07-2025 | సంపుటి : 11 | సంచిక : 177 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## డేటా సెంటర్ల ఏర్పాటుకు ఏపీ అనుకూలం: సీఎం చంద్రబాబు



సింగపూర్, జూలై 29: ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖపట్నంలో అందుకు అవసరమైన ఎకో సిస్టమ్ సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగపూర్ పర్యటనలో భాగంగా మంగళవారం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులతో సీఎం చంద్రబాబు నాయుడు రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ఈ సందర్భంగా వారికి ఆయన వివరించారు. త్వరలో గూగుల్ డేటా సెంటర్ సైతం విశాఖపట్నం వేదికగా ఏర్పాటు కానుందని తెలిపారు.అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖపట్నంలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని సోదాహరణగా వివరించారు. దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ఆ దేశ పారిశ్రామిక వేత్తలకు సీఎం వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కిపైగా పాలసీలు అమలు చేస్తున్నామన్నారు. పారిశ్రామిక విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అన్ని అవకాశాలను ఈ రౌండ్ టేబుల్ సమావేశం వేదికగా వారికి సీఎం చంద్రబాబు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై.. తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు.

**లాజిస్టిక్ కారిడార్‌గా కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం: సీఎం చంద్రబాబు** ఈ పర్యటనలో భాగంగా స్థానిక జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ తీర ప్రాంతంలోని కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం పోర్టులను కలుపుతూ పారిశ్రామిక – లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పోర్టులను అనుసంధానంతో చేయడంతోపాటు.. వీటికి సమీపంలో ప్రపంచ శ్రేణి చమురు రిఫైనరీ ఏర్పాటు కానుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐ ల్యాండ్‌ను సీఎం చంద్రబాబుతోపాటు మంత్రుల బృందం సందర్శించింది.ఈ ఐల్యాండ్ వేదికగా సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రో కెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం అందిస్తున్న సేవలను సింగపూర్ ఉన్నతాధికారులు సీఎం బృందానికి సోదాహరణగా వివరించారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం చేసిన ప్రణాళికలు, వివిధ యుటిలిటీ మోడల్స్‌తో పాటు లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలను చూపించారు. పెట్రో కెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్‌ను వారికి వివరించారు.మొత్తం 3 వేల హెక్టార్ల సముద్రాన్ని భూమిగా మార్చి అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ పెట్రో కెమికల్ హబ్‌ను ఏర్పాటు చేసినట్టు జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్ ఉన్నతాధికారులు వివరించారు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మించినట్టు తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టులో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌తో పాటు సమీకృత భద్రతా వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.మరో వైపు ఏపీ పారిశ్రామిక ప్రగతిలో సింగపూర్ కంపెనీలు కూడా గ్లోబల్ పార్టనర్‌లుగా కలసి రావాలని ముఖ్యమంత్రి పిలుపు నిచ్చారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ సందర్శనకు విచ్చేసిన ఏపీ సీఎం చంద్రబాబు ప్రతినిధి బృందానికి ఆ సంస్థ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.

## సింగపూర్‌లో మంత్రి లోకేష్ బిజీ బిజీ.. పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

అమరావతి: ఏపీకి పెట్టుబడులపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాల్లో పాల్గొంటున్నారు. వరుస భేటీలతో మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం జులై 29) బిజీ బిజీగా ఉన్నారు. క్యారియర్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ్ భాటియాతో మంత్రి నారా లోకేష్ సింగపూర్‌లోని షాంగ్రీలా హోటల్‌లో సమావేశం అయ్యారు. ఏపీలోని అమరావతి, విశాఖపట్నం వంటి స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లల్లో క్యారియర్ ఊఎంఅ (హీటింగ్, వెంటిలేషన్, ఎయిర్ కండీషనింగ్) వ్యవస్థలను అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీలోని టైర్-2, టైర్-3 నగరాల్లో వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు, ఆహార నిల్వలకోసం స్థిరమైన కోల్డ్ చైన్ లాజిస్టిక్ హబ్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని




ఆకాక్షించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని అరుణ్ భాటియా పేర్కొన్నారు.

**ఏపీలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలి: మంత్రి నారా లోకేష్**

సింగపూర్‌లో ఎస్టీ టెలిమీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లావత్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. భారత్‌లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డేటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్టీ టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లావత్ వెల్లడించారు.

## కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు



**ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ**
**సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు**
**హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు**
**ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం**

న్యూఢిల్లీ,జూలై29: పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచా÷–చారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండిపోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం: రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్ధాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు.ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు.ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు.


## పాకిస్థాన్ సరెండర్ అయ్యింది: అమిత్ షా

న్యూఢిల్లీ : ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ లోక్‌సభలో చర్చ సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా( మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతున్న సమయంలో.. పాకిస్థాన్ లొంగిపోయినట్లు ఆయన తెలిపారు. ఆ పరిస్థితికి దారితీసిన ఘటనలను ఆయన సభలో పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారని, దాంట్లో 25 మంది భారతీయులు, ఓ నేపాలీ ఉన్నారన్నారు. ఏప్రిల్ 30వ తేదీన సీసీఎస్ మీటింగ్‌లో




సింధూ నదీ జలాలపై నిర్ణయం తీసుకున్నామన్నారు. పాకిస్థానీ పౌరుల్ని వెనక్కి పంపామన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మీ, జేకే పోలీసులు ఉగ్రవాదులకు గట్టి బదులు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.మే 9వ తేదీన పాకిస్థాన్‌పై దాడి కోసం ఆర్మీకి ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి షా చెప్పారు. 11 ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశామన్నారు. నూర్ ఖాన్ ఛక్లా, మురిద్, సుగుర్దా, రఫికీ, రహీమ్ ఖాన్, జాకోబాబాద్, భోలారిని ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఆరు రేడార్లను, సర్ఫేస్ టు ఎయిర్ ఆయుధాలను ధ్వంసం చేశామన్నారు. ఎయిర్ బేస్‌లను టార్గెట్ చేయలేదని, కానీ భారత్‌లో ఉన్న పౌర ప్రాంతాలను పాకిస్థాన్ అటాక్ చేసే ప్రయత్నం చేసిందన్నారు. పాకిస్థాన్ తన దాడులకు చెందిన అన్ని రకాల సామర్థ్యాలను కోల్పోవడంతో, ఆ దశలో ఆ దేశానికి మరో అవకాశం లేకుండా పోయిందని, అప్పుడు పాకిస్థాన్ లొంగిపోయినట్లు అమిత్ షా తెలిపారు.మే 10వ తేదీన పాకిస్థాన్ డీజీఎంవో.. దాడుల్ని ఆపేస్తున్నట్లు సాయంత్రం 5 గంటలకు ఫోన్ చేశారన్నారు. అయితే అడ్వాంటేజ్ ఉన్న సమయంలో ఎందుకు అటాక్ చేయలేదని ప్రశ్నిస్తున్నారని, కానీ ప్రతి యుద్ధానికి ఓ సామాజిక కోణం ఉంటుందని మంత్రి అన్నారు. 1951, 1971లో జరిగిన యుద్ధాల గురించి ఆయన వెల్లడించారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను నెహ్రూ అప్పగించారని, షిమ్లా ఒప్పందంలో దాన్ని డిమాండ్ చేయలేదన్నారు.

## ఏనుగుల గుంపు కదలికలపై వాట్సాప్ ద్వారా హెచ్చరికలు.. పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్



చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు.అమరావతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ(మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.ఏనుగులు ఎటువైపు వెళుతున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రావ ూలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

# సంపాదకీయం

బుధవారం 30-07-2025

## లే ఆఫ్స్ సీజన్

రప్పా.. రప్పా.. ఇటీవల చాలా ఫేమస్ అయిన డైలాగ్ ఇది. పుష్ప2 సినిమాలోని ఈ డైలాగ్ ఇటీవల రాజకీయాల్లో వాడుతున్నారు. ఇప్పుడు ఇదే డైలాగ్ ఐటీ కంపెనీలను కూడా తాకింది. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విశ్వరూపం చూపిస్తూండటంతో ఐటీ రంగంలో అనిశ్చితి ప్రారంభమయింది. దిగ్గజాలు కూడా ఉద్యోగుల్ని భారీగా తొలగిస్తున్నాయి. ఏఐ రంగంలో నియామకాలు చేపడుతున్నాయి. లే ఆఫ్స్ చేయకుండా ఆపలేకపోతున్నామని సుందర్ పిచాయ్, సత్యనాదెళ్ల లాంటి వారు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రక్రియ ఇప్పుడు ఇండియాకూ పాకినట్లుగా కనిపిస్తోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మ్యాన్ పవర్‌లో రెండు శాతాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఇండియా ఐటీ రంగంలోనూ లే ఆఫ్స్ భయం ప్రారంభమయింది.టీసీఎస్ లో ఆరు లక్షలకు మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో పన్నెండు వేల మందికి లేఆఫ్స్ ప్రకటించనుంది. ఇందకు ముందే టీసీఎస్ ఓ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. అత్యధిక కాలం బెంచ్ పై ఉండే ఉద్యోగుల్ని పంపించేయాలని డిసైడ్ అయింది. బెంచ్ పై ఉండేవాళ్లు.. తమ స్కిల్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్స్ చేసుకునే అవకాశం కంపెనీ ఇస్తుంది. దాని ప్రకారం అప్ డేట్ చేసుకుని ఏదో ఓ ప్రాజెక్టులో చేరిపోతే ఉద్యోగం ఉంటుంది. లేదంటే పోతుంది. ఇలా వారిని ఉద్యోగాల్లో ఉంచడానికి, ఉండటానికి అన్ని అవకాశాలు కల్పించిన తర్వాతనే లేఆఫ్స్ ప్రకటిస్తున్నారు కానీ.. వర్క్ లో ఉండగా.. మెయిల్స్ పంపడం లేదు.ప్రాజెక్టులు వస్తున్నప్పుడు ఐటీ కంపెనీలు.. బెంచ్ స్ట్రెంత్ నూ ఉంచుకుంటాయి. ఒకప్పుడు మ్యాన్ పవర్ అందుబాటు తక్కువగా ఉండేది. ఇప్పుడు ఓవర్ ఫ్లో అవుతోంది. పైగా ఆటోమేషన్ , ఏఐ సాంకేతికతలు రొటీన్ టాస్కల అవసరాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్ వంటి రోల్స్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇతర సంస్థలు కూడా ఇదే దారిలో నడిచే అవకాశం ఉందని ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి ఇతర ఐటీ సంస్థలు లాభదాయకతను కాపాడుకోవడానికి , క్లయింట్ డిమాండ్‌లకు అనుగుణంగా ఉండటానికి ఇలాంటి లేఆఫ్స్‌ను అనుసరించవచ్చని అంచనా. సైబర్‌సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలలో స్కిల్ గ్యాప్ కారణంగా ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు సీనియర్ ఉద్యోగులు, ముఖ్యంగా మిడిల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నవారు, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా రీస్కిల్ చేసుకోవడంలో విఫలమవుతున్నారు. ఏఐ , ఆటోమేషన్ ఐటీ రంగాన్ని రీషేప్ చేస్తున్నాయి. ఇది రీస్కిల్లింగ్ , అప్‌స్కిల్లింగ్ అవసరాన్ని బలంగా చెబుతోంది. సంస్థలు హై-వాల్యూ సర్వీసెస్ , అధునాతన సాంకేతికతలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ దిశగా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిందే.భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సంస్థ అచ్చం ఈ డైలాగ్ తరహాలోనే ఉద్యోగులను ఊచకోత కోస్తోంది. 2025లో 12,261 ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది, ఇది దాని మొత్తం 6,13,069 మంది ఉద్యోగులలో 2%ని సూచిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, నైపుణ్య అసమానతలు ఈ లేఆఫ్‌లకు ప్రధాన కారణాలుగా సంస్థ చెబుతోంది. ఈ నిర్ణయం మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లపై ఎక్కువ ప్రభావం చూపనుంది, ఇది ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తోంది.టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ప్రకారం, 12,261 ఉద్యోగుల తొలగింపు నిర్ణయం అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, ఏఐ ఆధారిత ఆపరేటింగ్ మోడల్‌లు, నైపుణ్య అసమానతల కారణంగా తీసుకోబడింది. కంపెనీ గతంలో ఉద్యోగుల శిక్షణ, రీస్కిల్లింగ్‌పై గణనీయమైన పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈ చర్య అనివార్యమైందని పేర్కొన్నారు. ఈ లేఆఫ్‌లు ప్రధానంగా మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. వీరికి ఇప్పటికే ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించబడింది. ఈ నిర్ణయం టీసీఎస్ యొక్క భవిష్యత్-సిద్ధమైన వ్యూహంలో భాగంగా, ఏఐ, కొత్త టెక్నాలజీలలో పెట్టుబడులను పెంచడానికి తీసుకున్న చర్యగా టీసీఎస్ పేర్కొంటోంది.కఠినమైన బెంచ్ పాలసీ ఈ లేఆఫ్‌లలో కీలక పాత్ర పోషించింది. కంపెనీ నిబంధనల ప్రకారం, ఉద్యోగులు ఏడాదిలో కనీసం 225 రోజులు ప్రాజెక్టులలో చురుకుగా పనిచేయాలి, బెంచ్‌పై (ప్రాజెక్టు లేని స్థితిలో) గరిష్టంగా 35 రోజులు మాత్రమే ఉండాలి. ఈ పాలసీని అమలు చేయడంలో విఫలమైన ఉద్యోగులను లేఆఫ్ పేరుతో తొలగిస్తోంది. ఈ విధానం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. కొంతమంది ఈ విషయంలో కోర్టును ఆశ్రయించారు. ఈ ఒత్తిడి, అనిశ్చితి ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.రంగంలో కొత్త నియామకాలు 2025లో 72% తగ్గాయి. ఇది ఉద్యోగ ఆకాంక్షులకు, ప్రస్తుత ఉద్యోగులకు సవాల్‌గా మారింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అగ్ర కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్‌ను దాదాపు నిలిపివేసి, ఉన్న ఉద్యోగులను తగ్గించడంపై దృష్టి సారించాయి. ఈ పరిస్థితి ఐటీ నిపుణులలో ఆందోళనను పెంచుతోంది, ఎందుకంటే కొత్త అవకాశాలు లేకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. ఈ తగ్గుదల కారణంగా, ఐటీ రంగం ఒకప్పుడు రంగుల ప్రపంచంగా భావించబడిన ఆకర్షణను కోల్పోతోంది.ఆధారిత ఆటోమేషన్, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు టీసీఎస్ లేఆఫ్‌లకు ప్రధాన కారణంగా సీఈవో వెల్లడించారు. ఏఐ ఆపరేటింగ్ మోడల్స్ సంప్రదాయ ఐటీ రోల్స్‌ను తగ్గిస్తున్నాయి. క్లయింట్ డిమాండ్‌లో సంకోచం కంపెనీలను ఖర్చు తగ్గింపు చర్యలకు ఒత్తిడి చేస్తోంది. టీసీఎస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీలో పెట్టుబడులను పెంచుతోంది,

## మాల్దీవులు దిగొచ్చింది...

న్యూఢిల్లీ, జూలై 29, సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం లక్షద్వీప్ గురించి నరేంద్ర మోడీ గొప్పగా చెప్పారని మాల్దీవుల ప్రభుత్వం అడ్డగోలుగా వ్యాఖ్యలు చేసింది. భారత దేశంలో పర్యాటకం అత్యంత అద్వానంగా ఉంటుందని.. సముద్ర తీర ప్రాంతాలను సంరక్షించుకోలేదని.. అందువల్లే అక్కడికి పర్యాటకులు ఎక్కువగా రారని పిచ్చిపిచ్చిగా వ్యాఖ్యానించింది. అంతేకాదు ఆ వ్యాఖ్యలను సమర్ధించుకుంటూ నెత్తి మాసిన చైనాతో అంటకాగింది. అయితే చైనా తో స్నేహం ఎంత ప్రమాదమో.. భారతదేశంలో విరోధం ఎంత ఇబ్బందికరమో మాల్దీవులకు తెలిసి వచ్చింది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడానికి సిద్ధమైంది. వాస్తవానికి చైనా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఉంది కాబట్టి తమకు సహకరిస్తుందని మాల్దీవుల ప్రభుత్వం భావించింది. కానీ అది అంత సులభం కాదని.. తన అవసరాల కోసం మాత్రమే చైనా తమను వాడుకుందని మాల్దీవులకు అర్థమైంది. ఈ లోగానే మాల్దీవుల నుంచి భారత్ తన సైన్యాన్ని వెనక్కి రప్పించింది. ఎప్పుడైతే భారతదేశం మీద మాల్దీవుల ప్రభుత్వం అడ్డగోలుగా వ్యాఖ్యలు చేసిందో.. అప్పటినుంచి మన దేశం నుంచి పర్యాటకులు ఆ ప్రాంతానికి వెళ్లడం మానేశారు. దీంతో పర్యాటకపరంగా మాల్దీవులు తీవ్రంగా నష్టపోయింది. హోటళ్లు బోసిపోయాయి. వ్యాపారం లేక ఇతర సంస్థలు బోర్డు తిప్పేశాయి. దీంతో మాల్దీవులు ఒక్కసారిగా నేల చూపులు చూడడం మొదలుపెట్టింది.చైనాతో స్నేహం ప్రమాదకరమని.. భారతదేశాన్ని దూరం పెట్టడం తెలివి తక్కువ నిర్ణయం అని యి మాల్దీవులకు అర్థమైంది. ఆలస్యంగా నైనా గుణపాఠం నేర్చుకున్న ఆ ప్రభుత్వం ఒక్కసారిగా మోడీ శరణుజొచ్చింది. అంతేకాదు మా దేశాన్ని కాపాడాలి అంటూ కాళ్ళ మీద పడింది. వాస్తవానికి మాల్దీవులతో భారత్ ఎప్పుడూ శత్రుత్వాన్ని కోరుకోలేదు. కానీ మాల్దీవులే అనవసరంగా గెలుక్కుంది. చివరికి అది ఎంత ఇబ్బందికరమో ఆ దేశానికి తెలిసి వచ్చింది. దీంతో భారత ప్రధాని నరేంద్ర మోడీని తమ దేశానికి ఆహ్వానించింది. రెండు రోజులపాటు నరేంద్ర మోడీ అక్కడ పర్యటిస్తారు. మాల్దీవులలో పర్యటిస్తున్న ప్రధానికి అక్కడి అధికారులు, ప్రభుత్వం, ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మాల్దీవ్ రాజధాని మాలే ప్రాంతంలో రక్షణ మంత్రిత్వ శాఖ భవనంపై ఏకంగా అతిపెద్ద నరేంద్ర మోడీ భారీ చిత్రపటాన్ని ప్రదర్శించారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు.. మోడీకి అక్కడి సైనిక సిబ్బంది ఘన స్వాగతం పలికారు. మోడీ నడిచి వస్తుండగా.. రక్షణ శాఖ కార్యాలయం పై నరేంద్ర మోడీ భారీ చిత్రపటం కనిపిస్తున్న దృశ్యాలను కొంతమంది సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పుడు అవి సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. బలమైన నాయకుడు ఉంటే ఎంతటి రాజ్యమైనా సరే కాళ్ళ కిందికి రావాల్సిందేనని నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు.

## కవిత సీఎం అయితే...



హైదరాబాద్, జూలై 29, ఇటీవల జాగృతి మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత స్టేజ్ పైకి వచ్చే సమయంలో కొంతమంది సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. కవిత వారిని వారించినట్టు కనపడలేదు. ఆ నినాదాలు విని ఆమె బాగా సంతోషించారు. ఆ తర్వాత నిదానంగా ఏయ్ అల్లరి చేయకండి అంటూ సర్దిచెప్పారు. ఆరోజు జాగృతి తరపున బయటకు వచ్చిన వీడియోల్లో ఈ సన్నివేశం లేదు. కాస్త ఆలస్యంగా ఈ వీడియో బయటకు రాగా ఇప్పుడిది వైరల్ అవుతోంది. ఇంట్లో కుంపటి తీర్చు కెసిఆర్ ముందుఅక్కడ ఆ అన్నా చెల్లి కొట్టుకుంటున్నారు.కవిత సీఎం అయితే కేసీఆర్.. సీఎం సీఎం అంటూ నినాదాలు చేస్తుంటే వినడానికి బాగానే ఉంటుంది కానీ, సమయం సందర్భం లేకుండా జాగృతి మీటింగ్ లో కవిత వచ్చేటప్పుడు సీఎం సీఎం అనే నినాదాలు ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. పోనీ కవితే సీఎం అభ్యర్థి అనుకుంటే, మరి కేసీఆర్ ఏంకావాలని మరికొంతమంది లాజిక్ తీస్తున్నారు. అటు కేటీఆర్ ఏమో.. కేసీఆరే మన నెక్స్ట్ సీఎం అంటున్నారు. ఇంతకీ ఆ ఫ్యామిలీలో ఎంతమంది సీఎం అభ్యర్థులు ఉంటారు. అసలు బీఆర్ఎస్ పార్టీ ఫ్యూచర్ ఏంటో తెలియదు కానీ, సీఎం సీటుకి అప్పుడే పోటీ మొదలైందంటూ కౌంటర్లు పడుతున్నాయి. ముందు ఇంటి రాజకీయాలు చక్కబెట్టుకోవాలంటూ నెటిజన్లు సెటైర్లు పేలుస్తున్నారు. ఫ్యామిలీ పాలిటిక్స్.. పరిస్థితులు అనుకూలిస్తే రెండో దఫా అధికారం ముగిసేలోపు కేసీఆర్, కేటీఆర్ ని సీఎం చేస్తారని అనుకున్నారంతా. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే కేటీఆరే సీఎం అనే ప్రచారం జరిగింది. కానీ బీఆర్ఎస్ ఆ ఎన్నికల్లో బొక్కబోర్లా పడింది, ఆ తర్వాత ఎంపీ ఎన్నికల్లో సున్నా సీట్లతో మరింత దారుణ పరాభవం మూటగట్టుకుంది. ఆ తర్వాత కేటీఆర్ కి జ్ఞానోదయం అయింది. కేసీఆరే మన నెక్స్ట్ సీఎం అంటూ ఆయన పదే పదే చెప్పడానికి కారణం అదే. కేసీఆర్ ముందు వరుసలో ఉంటేనే బీఆర్ఎస్ కి కాస్తో కూస్తో ప్రజాదరణ ఉంటుంది, ఆయన్ని వెనక్కి నెట్టి కేటీఆర్ ముందుకొస్తే అంతే సంగతులు. హరీష్ వర్గం అప్పుడే పక్కకు వెళ్తుంది, మిగతా నాయకులు కూడా తలోదారి చూసుకుంటారు. అందుకే కేటీఆర్ తండ్రి పేరుని వాడుకోవాలని చూస్తున్నారు. కానీ ఆయనకు చెల్లెలి రూపంలో శత్రువు తయారైంది. కవిత రాజకీయం, కేటీఆర్ ని మరింత అభద్రతా భావంలోకి నెట్టేస్తోంది. మన నాయకుడు కేసీఆర్, మన బాస్ కేసీఆర్ అంటూ కవిత కూడా గతంలో పదే పదే ప్రస్తావించేవారు. అయితే ఇప్పుడామె రూటు మార్చినట్టు తెలుస్తోంది. సీఎం సీఎం అంటూ తనని పొగిడేస్తున్న అభిమానులను ఆమె ఎందుకు వారించలేదు? మనం అధికారంలోకి వస్తే సీఎం అయ్యేది కేసీఆరేనని ఆమె ఎందుకు చెప్పడం లేదు? అంటే కవిత మనసులో ఏదో ఉంది. బీఆర్ఎస్ కి ప్రత్యామ్నాయంగానే ఆమె జాగృతిని తెరపైకి తెస్తున్నారు. జాగృతి రాజకీయాలతో బీఆర్ఎస్ కి కానీ కేసీఆర్ ఫ్యామిలీకి కానీ సంబంధాలు లేవని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే సీఎం సీఎం అనే నినాదాలను ఆమె ఆస్వాదించారు. కవిత రాజకీయం ఎలా ఉన్నా.. కేసీఆర్ కుటుంబం మాత్రం ప్రజల్లో మరింత పలుచన అవుతోందని అంటున్నారు నెటిజన్లు.

## 31 నుంచి మీనాక్షి పాదయాత్ర



హైదరాబాద్, జూలై 29, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ జులై 31 నుండి తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, ప్రజలతో సంబంధాలను బలపరచడం, ప్రభుత్వ విధానాలను ప్రచారం చేయడం కోసం అని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. వారం రోజుల షెడ్యూల్ ను ఖరారు చేశారు. రోజుకో నియోజకవర్గంలో ప్రతి నియోజకవర్గంలో 8 నుండి 10 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తారు. పూర్తి డీటైల్స్ ప్రకటించాల్సి ఉంది. మీనాక్షి నటరాజన్ ఫిబ్రవరిలో తెలంగాణ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. అంతకు ముందు వరకూ దీపాదాస్ మున్షి ఉండేవారు. మీనాక్షి నటరాజన్ ఎన్ఎస్‌యూఐ నుండి పార్టీలో ఎదిగారు. మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్‌లో కీలక నేతగా పని చేశారు. 2009లో మధ్యప్రదేశ్‌లోని మండ్సౌర్ నుండి ఎంపీగా గెలిచారు. రాహుల్ గాంధీకి అత్యంత ఇష్టమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ప్రభుత్వం ఉన్నటికీ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకత్వం అంత చురుగ్గా లేదన్న అభిప్రాయంతో వారిని యాక్టివ్ చేసేందుకు మీనాక్షి నటరాజన్ ప్రయత్నిస్తున్నారు. స్థానిక ఎన్నికలు కూడా రానున్న సమయంలో ప్రజల సమస్యలను నేరుగా వినడం, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, వెనుకబడిన తరగతుల కుల గణన వంటి పథకాలను ప్రచారం చేయడానికిపాదయాత్ర అవసరమని నిర్ణయి?నికి వచ్చారు. ఈ పాదయాత్రను అంతర్గత సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకునే అవకాశం ఉంది. పార్టీలోని సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం మెరుగుపరచడం , అసంతృప్త నాయకుల సమస్యలను పరిష్కరించడం వంటివి మీనాక్షి నటరాజన్ చేపట్టే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన హామీలను అమలు చేసినప్పటికీ ఇంకా అనేక పథకాలు అమలు చేయాల్సి ఉందని.. అమలు చేసిన పథకాలు కూడా పూర్తిగా చేయలేదని విమర్శిస్తున్నారు. మొత్తం ఆరు వందల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తారని.. కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నగారా కూడా త్వరలోనే మోగనుండటంతో.. పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా మీనాక్షి నటరాజన్ ప్రణాళికలు రచిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ నేతల మధ్య సమన్వయం నెలకొల్పేందుకు ఆమె కృషి చేయనున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును ఆమె స్వయంగా అడిగి తెలుసుకోనున్నారు. రాష్ట్రంలో 15 రోజులు పాటు ఉండనున్న ఆమె.. జులై 29న పీసీసీ చీఫ్‌తో సమావేశం కానున్నారు.ఈ నెల 31 నుంచి ఏడు రోజుల పాటు జిల్లాల్లో ఆమె పాదయాత్ర మొదలవ్వనుంది. పరిగి సెగ్మెంట్ నుంచి పాదయాత్ర ప్రారంభించనున్న ఆమె తొలి దఫాలో పరిగి, అందోల్, ఆర్మూర్, ఖానాపూర్, చొప్పదండి, వర్ధన్నపేట సెగ్మెంట్లలో పర్యటిస్తారు. ప్రతి ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజకవర్గంలో పాదయాత్రతో పాటు రాత్రి బస కూడా ఏర్పాటు చేయాలని ఆమె భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలలో పాదయాత్ర చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు సమాచారం.ఒకవైపు పాదయాత్రలు చేస్తూనే మరోవైపు జిల్లాల పార్టీ ఇన్‌చార్జిలతో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీటింగ్ కూడా నిర్వహించనున్నారు. దీనిలో భాగంగానే ముందుగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో రేపు సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వన్ టు వన్ మీటింగ్ నిర్వహించి.. రాష్ట్రంలోని పాలన, గ్రూపు రాజకీయాలపై సమాచారం తెలుసుకోనున్నారు.

### పడిపోయిన భారీ వృక్షంతప్పిన ప్రమాదం

మెదక్,రామాయపేట మండలం అక్కన్నపేట వద్ద భారీ చింతచెట్టు నేలకొరిగింది. మెదక్-సిద్దిపేట ప్రధాన రహదారి పై ఒక్కసారిగా చెట్టు విరిగిపడటంతో, అటుగా వెళుతున్న ఒక ఆటో, ద్విచక్ర వాహనం దానిక కింద వుండిపోయాయి. అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో ఆటో డ్రైవర్, ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి బయటపడ్డారు. భారీ వృక్షం రోడ్డు పై పడడంతో పెను ప్రమాదం తప్పింది. రోడ్డుపై వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి

## నిమిషకు బిగ్ రిలీఫ్

న్యూఢిల్లీ, జూలై 29, చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. భారతీయ నర్సు నిమిషప్రియ విషయంలో అదే జరిగింది. ఆమె ఉరిశిక్షను రద్దు చేస్తున్నట్లు యెమెన్ అధికారులు కీలక ప్రకటన చేశారు. దీంతో ప్రియ కుటుంబసభ్యులు ఆనందంలో మునిగితేలుతున్నారు. భారత గ్రాండ్ ముఫ్తీ,సున్నీ లీడర్ కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం నుంచి సోమవారం రాత్రి ఈ ప్రకటన వెల్లడైంది. భారత విదేశాంగ శాఖ నుంచి అధికారిక ప్రకటన రావాల్సివుంది. ఈ నిర్ణయం తీసుకునే ముందు యెమెన్ రాజధాని సనాలో ఓ కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి ఉత్తర యెమెన్ అధికారులు, అంతర్జాతీయ దౌత్య ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ప్రియ ఉరిశిక్ష రద్దు కోసం భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు యెమెన్‌లో సూఫీ ముఖ్య పండితుడు షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ చర్చల కోసం ఓ బృందాన్ని నియమించారు. మరోవైపు అబుబాకర్ ముస్లియార్ ఉత్తర యెమెన్ ప్రభుత్వం-అంతర్జాతీయంగా మధ్యవర్తిత్వం నెరిపారు. ఆ చర్చలు ఫలించడంతో నిమిషప్రియ ఉరిశిక్ష రద్దుకు యెమెన్ అంగీకరించినట్లు ముఫ్తీ కార్యాలయం వెల్లడించిన ప్రధాన సారాంశం. మత పండితుల జోక్యంతో నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు అయినట్లు పేర్కొంది. ఆమె విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. నిమిష ప్రియ జైలు నుంచి విడుదల అవుతుందా? జీవిత ఖైదు పడే అవకాశం ఉందా? అనే దానిపై ఉత్కంఠ కంటిన్యూ అవుతుంది. మరణించిన యెమెన్ పౌరుడు తలాల్ మహదీ కుటుంబసభ్యులతో చర్చల తర్వాత తదుపరి నిర్ణయం వెలువడే ఛాన్స్ ఉంది. భారత ప్రభుత్వం,గ్రాండ్ ముఫ్తీ అబూ బకర్ అహ్మద్ సహా కొంతమంది మత పెద్దలు ఈ కేసులో జోక్యం చేసుకున్నారు. యెమెన్ హౌతీ అధికారులు గతంలో శిక్షను సస్పెండ్ చేశారు. ఇప్పుడు ఉరిశిక్షను అధికారికంగా రద్దు చేయడంతో నిమిషాకు కొత్త జీవితం ఇచ్చినట్లైంది. షేక్ అబూ బకర్ అహ్మద్ ఇస్లామిక్ పండితుడు. షరియా చట్టంపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉంది. భారతదేశంలో గ్రాండ్ ముఫ్తీ అనే బిరుదు అనధికారికంగా ఉన్నప్పటికీ, దేశంలోని సున్నీ ముస్లిం సమాజంలో ఓ కీలకమైన వ్యక్తిగా పరిగణించబడతారు. 2011లో నిమిషప్రియ నర్సు ఉద్యోగం నిమిత్తం కేరళ నుంచి యెమెన్‌కు వెళ్లింది. అక్కడ పలు ఆసుపత్రిలో పని చేసిన ఆమె తర్వాత సొంతంగా క్లినిక్ ప్రారంభించాలని నిర్ణయించుకుంది. యెమెన్ చట్టం ప్రకారం విదేశీ పౌరులు స్థానిక పౌరుడితో భాగస్వామ్యం ఉంటేనే ఆ వ్యాపారం చేయవచ్చు. ఈ క్రమంలో నిమిష నర్సుగా పని చేస్తున్నప్పుడు యెమెన్ జాతీయుడు తలాల్ అబ్దో మహదీతో పరిచయం మొదలైంది. చివరకు ఇద్దరు కలిసి 2015లో ఓ క్లినిక్ ప్రారంభించారు. ఆమె వ్యక్తిగత జీవితం నుండి ఫోటోలను దొంగిలించి వారు వివాహం చేసుకున్నారని తప్పుగా పేర్కొన్నాడు మహదీ. దీంతో క్లినిక్ సంపాదన తీసుకోవడం మొదలుపెట్టాడు. చివరకు నిమిష పాస్‌పోర్టు స్వాధీనం చేసుకున్నాడు. జరిగిన ఘటనతో మనస్తాపానికి గురైన నిమిష.. అధిక మోతాదులో మహదీకి మత్తుమందు ఇచ్చి చంపినట్టు అక్కడి చట్టాలు నిర్ధారించాయి. ఆమె పారిపోవడానికి ప్రయత్నించే క్రమంలో యెమెన్ అధికారులు అరెస్టు చేశారు. 2024 లో మహదీ హత్యకు నిమిషకు మరణశిక్ష విధించింది అక్కడి ప్రభుత్వం

### కొనసాగుతున్న ఆపరేషన్ మహదేవ్

న్యూఢిల్లీ, జూలై 29, జమ్ముకాశ్మీర్‌లో ఆపరేషన్ మహదేవ్ కొనసాగుతోంది. పహల్గామ్ దాడి ఉగ్రవాదులే లక్ష్యంగా ఆపరేషన్ మహదేవ్ చేపట్టారు. ఇప్పటికే ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. పహల్గామ్ ఉగ్రదాడికి కుట్ర పన్నిన సులేమాన్ అలియాస్ ఆసిఫ్, గత ఏడాది సోనామార్గ్ టన్నెల్ పేల్చివేత కుట్రలో పాల్గొన్న జిబ్రాన్, ఉగ్రవాది హమ్జా అఫ్గానీ హతమయ్యారు.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు శాటిలైట్ ఫోన్ ఉపయోగించడంతో వెంటనే పారాకమాండోలు అప్రమత్తం అయ్యారు. ఉగ్రవాదుల నుంచి ఒక ఓ4 కార్బైన్ రైఫిల్, ఇతర ఆయుధాలను భద్రతాదళాలు స్వాధీనం చేసుకున్నాయి. మరికొంతమంది ఉగ్రవాదులు ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడి ఘటనకు సులేమాన్ సూత్రధారి అని భద్రతా దళాలు భావిస్తున్నాయి. గతంలో పాకిస్థాన్ సైన్యంలో సులేమాన్ పని చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత లష్కరే తోయిబా కోసం సులేమాన్ పనిచేస్తున్నట్లు సమాచారం.ఓ వైపు పార్లమెంట్‌లో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరుగుతున్న వేళ పహల్గామ్ ఉగ్రదాడికి కుట్ర పన్నిన ఆసిఫ్ ఎన్‌కౌంటర్ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఘటన తరువాత శ్రీనగర్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. హర్వాన్-లద్వాస్ ప్రాంతంలో మరికొంతమంది ఉగ్రవాదులు నక్కినట్టు అనుమానిస్తున్నారు. ఉగ్రవాదుల ఏరివేతకు భద్రత బలగాలు కూంబింగ్‌ను కొనసాగిస్తున్నాయి.పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టులను కాల్చిచంపారు ఉగ్రవాదులు. ఎఖీఈ ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు పహల్గామ్‌లో మారణహోమానికి పాల్పడ్డారు.

### మంథనిలో ఘనంగా నాగపంచమి వేడుకలు

-పుట్టలలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

మంథని మంథని పట్టణంలో నాగపంచమి వేడుకలను భక్తులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు తెల్లవారుజాము నుండే నాగదేవతను పూజించి, పుట్టలలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. నాగపంచమిని పురస్కరించుకొని మంథని పట్టణం పెంజరుకట్టలోని శ్రీ నాగమయ్య పుట్ట వద్ద, బోయినిపేటలోని శ్రీ నాగులమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా మహిళలు నాగదేవతకు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. బొయిని పేట లోని నాగులమ్మ దేవాలయం వద్ద మైసమ్మ, రావి, వేప చెట్లకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పండుగ సందర్భంగా మహిళలు ఉపవాసాలుండి, నాగదేవతను పూజిస్తారు.నాగదేవత తమ కుటుంబాలను కాపాడాలని, సుఖశాంతులతో ఉంచాలని కోరుకున్నారు. మంథని మండలం లో.... మండలంలోని పలు గ్రామాల్లో నాగుల పంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.

# ఒక్క ఏడాదిలో ముగ్గురు కమిషనర్లా..

హైదరాబాద్, జూలై 29, బల్దియాకు ఏడాది కాలంలోనే ముగ్గురు కమిషనర్లు వచ్చారు?వెళ్లారు. ఇప్పుడు బల్దియాను నాలుగో కమిషనర్ నడిపిస్తున్నాడు. ఏ ముహూర్తాన వాళ్లు గ్రేటర్ ఆఫీస్‌లో అడుగు పెడుతున్నారో కానీ..కాంట్రవర్సీలు, వివాదాలకు కేరాఫ్‌గా మారుతున్నారు. ఇప్పుడు లేటెస్ట్‌గా బల్దియా బాస్ ఆర్‌వీ కర్ణన్ తీరు వివాదాస్పదంగా మారుతోంది. ఇప్పటికే ఆయన తీసుకున్న పలు నిర్ణయాలు వివాదాస్పదం కాగా?తాజాగా ఆయన వైఖరిని నిరసిస్తూ ఉద్యోగులు ధర్నాకు దిగడం బల్దియాలో హాట్ టాపిక్ అయింది. తెలంగాణకు తలమానికం భాగ్యనగరం. హైదరాబాద్ మహానగరాన్ని శాసించే బల్దియా బాస్‌లు ఎప్పుడూ ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటికే నలుగురు కమిషనర్లు మారారు. రోనాల్డ్ రాస్ తర్వాత ఆమ్రపాలి..ఇలంబర్తి?ఇలా కమిషనర్లు వస్తున్నారు..అలా చూస్తుండగానే పోతున్నారు. ఇక తాజాగా కమిషనర్ బాధ్యతలు చేపట్టిన ఆర్‌వీ కర్ణన్ చుట్టూ వివాదాలు చుట్టుకుంటున్నాయి.కారణాలేవైనా తరచూ కమిషనర్ల మారుతుండటంతో బల్దియా పరిస్థితి గందరగోళంగా మారింది. ఇలంబర్తి కమిషనర్‌గా ఉన్నప్పుడు లోపాలను సరిదిద్ది, అడ్డగోలు వ్యవహారాలకు చెక్ పెట్టే ప్రయత్నం చేశారన్న చర్చ ఉంది. అనేక అంశాలు గాడిన పడుతున్నాయన్న సందర్భంలోనే అనూహ్యంగా ఆయన్ను బదిలీ చేయడంతో..పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. రోనాల్డ్‌రాస్, ఆమ్రపాలి కూడా గ్రేటర్ను అర్థం చేసుకొని, గాడిలో పెట్టే టైమ్‌లోనే బల్దియా నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. తరచుగా కమిషనర్లను మార్చడం..అభివృద్ధి పనులు నిలిచిపోవడం..నిధుల కొరత కారణంగా జీహెచ్ఎంసీలో పాలన పడకేసే పరిస్థితి వచ్చిందంటున్నారు.ఇక తాజాగా కమిషనర్‌గా వచ్చిన ఆర్‌వీ కర్ణన్ తీరుపై ఏకంగా ఉద్యోగులు ఆందోళన చేయడం చర్చనీయాంశం అవుతోంది. గతంలో ఏ కమిషనర్ తీరుపై కూడా ఉద్యోగులు నేరుగా ఆందోళనకు దిగిన దాఖలాలు లేవు. శానిటేషన్‌లోని పర్మినెంట్ కార్మికులకు, శానిటరీ సూపర్ వైజర్లకు బయోమెట్రిక్ పెట్టాలని నిర్ణయించడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అంతేకాదు ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు, బిల్ కలెక్టర్లకు ట్రేడ్ లైసెన్స్ జారీ..అడ్వర్టైజ్‌మెంట్ ఫీజు వసూలు పనులు అప్పగించారు కమిషనర్ కర్ణన్.నిబంధనల ప్రకారం ఆ పనులు లైసెన్స్ ఆఫీసర్లు లేదా మెడికల్ అధికారులు చేయాల్సి ఉండగా?కమిషనర్ అప్పగిస్తారంటూ కార్మికులు రోడ్డెక్కారు. కమిషనర్ చేసిన ఈ మార్పు ఇప్పుడు బల్దియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకు ముందు మాన్‌సూన్ టీమ్స్ కోసం ఈసుజి వెహికల్స్ కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలిచిన సమయంలోనూ కర్ణన్‌పై ఆరోపణలు గుప్పుమన్నాయ్. దీంతో వర్షాకాల ఎమర్జెన్సీ బృందాలను ఏకంగాగ్రేటర్ నుంచి తప్పించి హైడ్రాకు అప్పగించింది సర్కార్.ఇక శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సానిటరీ జవాన్లకు బయోమెట్రిక్ పద్ధతిలో అటెండెన్స్ తీసుకోవాలని నిర్ణయించడంపైనా తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అడిషనల్ కమిషనర్లను, డిప్యూటీ కమిషనర్లను ఇష్టారాజ్యంగా బదిలీలు చేశారనే విమర్శలూ వ్యక్తమవుతున్నాయి. అడిషనల్ కమిషనర్లుగా ఉన్న నలుగురు అధికారుల్లో ఇద్దరిని మంత్రిత్వశాఖకి పంపించంగా? మరొక ఇద్దరిని జాయింట్ కమిషనర్‌లుగా నియమించారు. దాంతో వాళ్లిద్దరు తమ పోస్టును తగ్గించారనే అసంతృప్తితో లాంగ్ లీవ్‌పై వెళ్లిపోయారు.మరోవైపు వర్షాకాలం ప్రారంభమైన తరుణంలో ఒకేసారి 20మందికిపైగా డిప్యూటీ కమిషనర్లను బదిలీ చేయడం కూడా వివాదాస్పదంగా మారింది. ట్రాన్స్‌ఫర్‌లతో కొత్తగా వెళ్లిన ప్రాంతాల్లో వర్షాకాల ఇబ్బందులను పరిష్కరించడంలో సదరు డిప్యూటీ కమిషనర్లు ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. బదిలీల విషయంలో కూడా కమిషనర్ అత్యుత్సాహంగా వ్యవహరించారన్న విమర్శలు వస్తున్నాయ్.గ్రేటర్ పరిధిలో పనిచేసే ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లకు రెండు పనులను అదనంగా కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు కమిషనర్ ఆర్వీ కర్ణన్. ఇంతకాలం లైసెన్స్ ఆఫీసర్లు వసూలు చేసే ట్రేడ్ లైసెన్స్ ఫీజు బాధ్యతను బిల్ కలెక్టర్లకు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు అప్పచెప్పారు. అంతేకాకుండా అడ్వర్టైజ్‌మెంట్ ఫీజులు కూడా వారే వసూలు చేయాలంటూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు ఏకంగా కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. వేల కోట్ల రూపాయల ఆస్తి పన్నులు వసూలు చేయడానికే తమకు టైమ్ సరిపోవడం లేదని..కొత్తగా ఈ పనులు అప్పజెప్తే ఎలా పని చేయాలంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు పని పెరిగిపోగా మరొకవైపు టార్గెట్లు రీచ్ కావడం లేదంటూ మెమోలు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టం ప్రకారం ఇతరులు చేయాల్సిన పనులను తమతో చేయించడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నిస్తున్నారు. వారి వాదనలోనూ నిజముందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎవరితో ఏ పని చేయించుకోవాలన్న అవగాహన లేకపోవడంవల్లే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గ్రేటర్ ఎన్నికల ముందు కమిషనర్ కర్ణన్ తీసుకుంటున్న నిర్ణయాలు సర్కార్‌కు సమస్యగా మారే అవకాశాలున్నాయన్న టాక్ విన్పిస్తోంది.

## సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి



ఖమ్మం, జూలై 29, తెలంగాణలో భారీ వర్షాల కారణంగా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి పడిపోయింది. ఫలితంగా విద్యుత్? కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఆటంకం ఏర్పడింది. నిల్వలు పడిపోయాయి.తెలంగాణవ్యాప్తంగాగత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీని కారణంగా అనేక చోట్ల జనజీవనం స్తంభించింది. కాగా భారీ వర్షాల ప్రభావం సింగరేణికార్యకలాపాలపైనా పడింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి భారీ స్థాయిలో పడిపోయింది. వాస్తవానికి రోజుకు 2.20లక్షల బొగ్గు డిమాండ్? ఉండగా, వర్షాల కారణంగా సగటున లక్షన్నర టన్నుల కన్నా తక్కువ ఉత్పత్తి జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మరీ ముఖ్యంగా ఈ బొగ్గును థర్మల్? విద్యుత్? కేంద్రాలతో పాటు అనేక పరిశ్రమలకు సరఫరా చేయాల్సి ఉండటంతో, ఆయా చోట్ల కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది.నిబంధనల ప్రకారం ప్రతి థర్మల్? కేంద్రంలో కనీసం 22 రోజులకు సరిపడా స్టోరేజీ ఉండాలి. కానీ భద్రాద్రి విద్యుత్? ప్లాంటులో ప్రస్తుతం, కేవలం 14 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నట్టు సమాచారంఇంకా చెప్పాలంటే, ఇలా 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు లేని ప్లాంట్?లను రెడ్? లిస్ట్?లో పెడతారు. మరోవైపు ఈ బొగ్గు ఉత్పత్తి కొరత తెలంగాణ మాత్రమే కాదు, ఏపీతో పాటు దేశవ్యాప్తంగా అనేక విద్యుత్? కేంద్రాలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్?లోని రాయలసీమ విద్యుత్? కేంద్రం, తెలంగాణలోని భద్రాద్రి సహా దేశంలోని 13 ప్లాంటులకు బొగ్గు కొరత కనిపిస్తున్నట్టు పలు నివేదికలు చెబుతున్నాయి.దేశీయంగా ఉత్పత్తి పడిపోవడంతో పాటు విదేశాల నుంచి దిగుమతి కావాల్సిన బొగ్గులో కూడా జాప్యం కనిపిస్తుండటంతో నిల్వలు మరింత పడిపోయినట్టు కేంద్ర విద్యుత్? మండలి వెల్లడించింది.ఆంధ్రప్రదేశ్?లోని విద్యుత్? ప్లాంట్లకు బొగ్గు ఇంకా అందాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.దేశంలోని 184 థర్మల్? ప్లాంట్లకు ఎప్పటికప్పుడు బొగ్గును సరఫరా చేయాలి. వీటికి 2.15లక్షల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్?, తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ్? బెంగాల్?లోని థర్మల్? ప్లాంట్లలో ప్రస్తుతం కొరత ఎక్కువగా కనిపిస్తోంది. ఉపశమనం కలిగించే విషయం ఏంటంటే.. ఉత్తర భారతంలో ఉన్న ప్లాంట్లలో బొగ్గు కొరత పరిస్థితులు ఇంకా కనిపించలేదు.కోల్? ఇండియా గనుల నుంచి బొగ్గు సరఫరా నిత్యం జరుగుతోంది. ఉత్తరాదిన వర్షాల ప్రభావం ఉన్నప్పటికీ ఎలాంటి ఆటంకాలు లేవు.

### మూసాపేటలో ఆక్రమణల నుంచి పార్కుకు విముక్తి

**పార్కు స్థలంలో కబ్జాలు తొలగించిన హైడ్రా**

హైదరాబాద్, మూసాపేటలోని ఆంజనేయ నగర్ లో ఆక్రమణలకు హైడ్రా తొలగించింది. 2000 గజాల పార్కు స్థలంలో కబ్జాలు జరిగినట్లు హైడ్రా గుర్తించింది. మంగళవారం కబ్జాలను తొలగించింది. హుడా లేఔట్ ప్రకారం 2000 గజాలను పార్కు కోసం కేటాయించిన స్థలంగా నిర్ధారణ అయింది. యాసిన్ పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నట్లు పిర్యాదులు అందాయి. రోడ్డుకు ఒకవైపు టెంట్ సామాన్ల దుకాణం యాసిన్ నిర్వహిస్తున్నాడు. దుకాణానికి ఎదురుగా ఉన్న 2 వేల గజాల పార్కు స్థలంలో టెంట్ సామాన్లు, సౌండ్ సిస్టమ్ మెటీరియల్, జనరేటర్ల రిపేరింగ్ తదితర వ్యాపార కార్యక్రమాలకు వినియోగిస్తున్నాడు. జీహెచ్ఎంసి గతంలో ఈ పార్కు అభివృద్ధికి రూ. 50 లక్షలు విడుదల చేసింది. పార్కు చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అయితే ఆ పనులను యాసిన్, అతని అనుచరగణం అడ్డుకున్నారు. మరోవైపు, లేఔట్ ప్రకారం పార్కును ఆభివృద్ధి చేయాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు. స్థానికులు జీహెచ్ఎంసి, పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేసారు.

## కమలం వైపు మల్లారెడ్డి చూపా...?



హైదరాబాద్, జూలై 29, మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పక్క చూపులు చూస్తున్నారన్న గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. ఆయన గులాబీ పార్టీలో ఉన్నా చూపంతా పక్క పార్టీలపైనే ఉందని చాలా రోజులుగా చర్చ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారన్న ప్రచారం జరిగింది. తన సన్నిహితుల ద్వారా ప్రయత్నం కూడా చేశారనే టాక్ నడిచింది.రెండు మూడు సందర్భాల్లో నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మరీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి ట్రై చేశారనే చర్చ జరిగింది. ఎలా గెలుస్తావో చూస్తానంటూ అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ ను తొడగొట్టి సవాల్ చేసిన మల్లన్న? ప్రతిపక్షంలోకి మారగానే రేవంత్‌రెడ్డిని తన మనవరాలు పెండ్లికి పిలిచి..మనవళ్లతో సీఎం కాళ్లు మొక్కించారు. లాస్ట్‌కు బెంగళూరుకు వెళ్లి కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూడా కలిసి వచ్చారు మల్లారెడ్డి. అయినా కాంగ్రెస్ గూటికి చేరేందుకు క్లియరెన్స్ రాలేదట. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న మల్లన్న..ఎంతో అవసరమైతే తప్ప పెద్దగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని చెబుతున్నారు.అధికార కాంగ్రెస్‌లో చేరదామనుకుంటే సాధ్యం కాలేదు కాబట్టి కనీసం బీజేపీలోకైనా వెళ్దామని మల్లన్న భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకోసం తనదైన స్టైల్లో పావులు కదుపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. తన ఎంట్రీ కంటే ముందు తన కోడలు ప్రీతిరెడ్డిని బీజేపీలోకి పంపేందుకు మల్లారెడ్డి ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సంజయ్‌తో మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి భేటీ అయ్యారని అంటున్నారు.పాతబస్తీలో బోనాల సందర్భంగా మేకల మండికి చెందిన ఓ బీజేపీ నేత ఇంట్లో బండి సంజయ్‌తో ప్రీతిరెడ్డి లంచ్ మీటింగ్‌లో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ప్రీతిరెడ్డి, బండి సంజయ్ ఫోటోలతో ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేయడం చర్చకు దారి తీసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోడలు అయిన ప్రీతిరెడ్డి..బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో భేటీ అవడం పొలిటికల్ టాపిక్ అయింది. ప్రస్తుతం మల్లారెడ్డి విద్యాసంస్థల బాధ్యతలు చూస్తున్నారు ప్రీతిరెడ్డి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మల్లారెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.2024 లోక్‌సభ ఎన్నికల్లో మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డిని బరిలో దింపాలని అనుకున్నా తర్వాత ఆ ఆలోచనను విరమించుకున్నారు. అప్పటి నుంచే మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీపై కొంత అసంతృప్తితో ఉంటూ వస్తున్నారట. ఇప్పుడు ఆయన కోడలు ప్రీతిరెడ్డి బీజేపీవైపు అడుగులేస్తున్నారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు, బండి సంజయ్‌కి గ్యాప్ ఉందంటూ ప్రచారం జరుగుతుండటం..ఇద్దరి కోల్డ్ వార్ రచ్చకెక్కిన నేపథ్యంలో..గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ టికెట్ ఆశించిన ప్రీతిరెడ్డితో బండి సంజయ్ భేటీ అవడం హాట్ టాపిక్ అవుతోంది. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో మల్లారెడ్డి కుటుంబానికి ఉన్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని ఈటల రాజేందర్‌కు చెక్ పెట్టేందుకు బండి సంజయ్ ప్లాన్ చేస్తున్నారా అన్న చర్చ మొదలైంది.ఈ రాజకీయ సమీకరణాల్లో భాగంగానే కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి భేటీ అయ్యారనే టాక్ వినిపిస్తోంది. బండి, ప్రీతిరెడ్డి లంచ్ మీటింగ్‌పై బీఆర్ఎస్ పార్టీలోనూ చర్చ జరుగుతోంది. టైమ్ చూసి మల్లారెడ్డి బీఆర్ఎస్‌ను వదిలి జంప్ అయ్యేందుకు రెడీ అవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తనతో పాటు కొడుకు భద్రారెడ్డి లేదంటే కోడలు ప్రీతిరెడ్డిని పోటీ చేయించే యోచనలో మల్లారెడ్డి ఉన్నట్లు చెబుతున్నారు.సేమ్ టైమ్ బీజేపీలోకి వెళ్తే తన విద్యాసంస్థలకు, బిజినెస్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారట. కారులోనే ఉంటారా గానీ క్లారిటీ వచ్చేలా లేదు. కారు గుర్తుపై మేడ్చల్, మల్కాజిగిరి నుండి గెలిచిన మామ,అల్లుళ్లు మల్లారెడ్డి,రాజశేఖర్ రెడ్డిలు ఎన్నికల దాకా బీఆర్ ఎస్ లోనే కొనసా గినా? కోడలిను మాత్రం కమలద ళంలో చేర్చడం ఖాయమనే టాక్ నడుస్తోంది.

## ఎయిర్ పోర్టు పనుల్లో ముందడుగు

వరంగల్, జూలై 29, )వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రాష్ట్ర సర్కార్ మరో ముందడుగు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది.ఈ నిధులను ముఖ్యంగా భూసేకరణంతో పాటు ఇతర అనుమతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఎయిర్‌పోర్టు పరిధిలో ఇప్పటికే 696 ఎకరాల భూమి ఉన్న సంగతి తెలిసిందే. అయితే బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధిలో భాగంగా మరో 253 ఎకరాల భూమి కావాలని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కోరుతోంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం చాలా రోజులుగా కసరత్తు చేసింది. ఇందులో భాగంగా నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించింది.అదనంగా కోరిన 253 ఎకరాల భూమిలో రన్‌వే విస్తరణ కోసం టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ, నేవిగేషనల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్టలేషన్ విభాగాల పనులు చేపట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన నిధులతో భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయనున్నారు.వరంగల్ లోని మామునూరు విమానాశ్రయం చాలా ఏళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా?. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు అవసరమని మార్చి నెలలో గుర్తించింది. ఈ ప్రక్రియను కూడా శరవేగంగా పూర్తి చేసే దిశగా సర్కార్ అడుగులు వేసింది. అయితే పరిహారం విషయంలో రైతుల ఆందోళనల నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియ కాస్త ఆలస్యమైంది.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నిధులతో మిగతా భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. 30 నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

## మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి

రంగారెడ్డి, జూలై 29, అభివృద్ధిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నగరం హైదరాబాద్. అనేక మందికి ఉపాధి కేంద్రంగా మారింది. దేశ విదేశాల నుంచి ప్రజలు, ఉద్యోగులు, కూలీలు ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. పర్యాటకంగా కూడా నగరానికి గుర్తింపు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తోంది. మరోవైపు కేంద్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తోంది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సిగలోకి మరో నగ అలంకరించబోతోంది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వంతెన తర్వాత, మీర్ ఆలం చెరువుపై రెండో కేబుల్?స్టేడ్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ వంతెన నగర రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడమే కాక, ఆర్థిక, పర్యాటక రంగాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు.కొత్త కేబుల్?స్టేడ్ బ్రిడ్జి హైదరాబాద్‌లోని మీర్ ఆలం చెరువుపై నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడే ఎందుకు అంటే.. ఇది చింతల్‌మెట్ రోడ్‌ను బెంగళూరు నేషనల్ హైవేతో అనుసంధానిస్తుంది. ఈ వంతెన ఓల్డ్ సిటీలోని బహదూర్‌పురా ప్రాంతంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడానికి రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటోంది. అంచనా వ్యయం సుమారు రూ.363 కోట్లుగా ఉండగా, వంతెన మొత్తం పొడవు 2.65 కిలోమీటర్లు, ఇందులో ప్రధాన వంతెన, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంప్‌లు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు హైదరాబాద్‌ను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఒక కీలక దశ.మీర్ ఆలం చెరువు కేబుల్ బ్రిడ్జి నాలుగు లేన్‌ల హై?లెవల్ వంతెనగా రూపొందించబడుతుంది, ఇది రవాణా సౌలభ్యంతోపాటు చూడడానికి ఆకర్షణగా కూడా ఉంటుంది. ఈ వంతెన డిజైన్‌లో దుర్గం చెరువు వంతెన లాంటి ఎక్స్‌ట్రాడోస్డ్ కేబుల్?స్టేడ్ సాంకేతికతను అనుసరించే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో రంగురంగుల లైటింగ్, ఆధునిక డిజైన్‌తో ఈ వంతెన నగరంలోని పర్యాటక ఆకర్షణలకు మరో మణిహారంగా మారనుంది. నాలుగు లేన్‌ల డిజైన్ రద్దీని తగ్గించి, సమర్థవంతమైన రవాణాను సాధ్యం చేస్తుంది. తక్కువ పిల్లర్లతో నిర్మాణం జరిగేలా రూపొందించబడి, చెరువు పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. వంతెన చుట్టూ వినోద కేంద్రాలు, వాణిజ్య కార్యకలాపాల అభివృద్ధికి ఊతం ఇస్తుంది. స్థానిక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఈ ప్రాజెక్టును స్వాగతిస్తూ, ఇది స్థానికులకు వినోద, ఆర్థిక అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు.

## రేవంత్ చేయి పట్టుకోనున్న రాజాసింగ్ !

హైదరాబాద్, జూలై 29, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన తరువాత ఆ ఎపిసోడ్ పూర్తయ్యిందని అందరూ భావించారు. కానీ బీజేపీలో ఒక కొత్త డ్రామాకు తెరలేచింది. రాజాసింగ్ రాజీనామా విషయంలో పునరాలోచించాలని ఆ పార్టీకి చెందిన ఒక కార్యకర్త ఆయనతో ఫోన్లో మాట్లాడిన ఆడియో క్లిప్ బీజేపీ లో మరో చర్చకు దారితీసింది. ఆయన పార్టీలో ఉంటేనే బాగుంటుందని కొంతమంది నాయకులు భావిస్తున్నట్లు వారి అంతరంగాన్ని ఆ ఆడియో క్లిప్ ద్వారా బహిరంగపరచినట్లు తెలుస్తోంది. దానికి తోడు ఎంపీ అరవింద్ సైతం ఒక మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజాసింగ్ ఒక మిస్డ్ కాల్ తో పార్టీలో తిరిగి జాయిన్ అవుతారని కామెంట్ చేయడంతో మళ్లీ చర్చ ఊపందుకుంది. అయితే తాను బీజేపీలో తిరిగి చేరే ప్రసక్తే లేదని రాజా సింగ్ ప్రకటించడంతో పాటు అందుకు చేస్తున్న ప్రయత్నాలపై ఆయన ఎదురుదాడికి దిగడంతో దాదాపు ఆయన పార్టీతో తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది.తాను తిరిగి పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు చేస్తున్న ప్రచారాన్ని ఫేక్ అంటూ తిప్పికొట్టారు. పార్టీలో ప్రస్తుతం పరిస్థితి బాగోలేదని, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధిని కొంతమంది అడ్డుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.అలాగే మహిళా శక్తి పేరుతో కొంతమంది తనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం తప్పని, తన నుంచి ఎవరికి హాని జరగదని స్పష్టం చేశారు.అయితే గోషామహల్ నుంచి మాధవీలతకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోందిబీజేపీలో కరుడుకట్టిన హిందుత్వ వాదిగా పనిచేసిన రాజా సింగ్ అధ్యక్ష స్థానం ఇవ్వలేదని రాజీనామా చేసినట్లు వచ్చిన ఆరోపణలు తిప్పికొడుతూ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ రాజీనామా చేసినట్లు బహిర్గతమయ్యాడు. అయితే కరుడుకట్టిన హిందుత్వ వాది ఆయన ఈ నాయకుడు ఏ పార్టీలో చేరే అవకాశాలున్నాయనే విషయమై చర్చ ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎక్కువ అవకాశము ఉన్నట్లు గతంలో రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిహిత్యం తో పాటు, ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి పాలనపై ఆయన ప్రశంసల వర్షం కురిపించడం చూస్తుంటే ఎక్కువగా ఆయన ఆ పార్టీ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

### భార్యా పిల్లలను వదిలేసి ట్రాన్స్ జెండర్తో సహజీవనం

జగిత్యాలజూలై 29,జగిత్యాల జిల్లాలో ఒక విచిత్ర ఘటన వెలుగుచూసింది. ఇద్దరు పిల్లల తండ్రి అయిన వ్యక్తి, తన భార్యను వదిలేసి ట్రాన్స్ జెండర్తో సహజీవనం చేసస్తున్నాడు. జగిత్యాల పట్టణానికి చెందిన బింగి రాజశేఖర్కు, పెంబట్ల గ్రామానికి చెందిన లాస్యతో 2014లో వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలి కాలంలో రాజశేఖర్, హైదరాబాద్కు చెందిన ట్రాన్స్ జెండర్ దీపుతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకున్నాడు. ఈ నేపథ్యంలో భార్య లాస్యను వదిలి, దీపుతో సహజీవనం ప్రారంభించాడు. ఈ విషయం తెలిసిన భార్య లాస్య, మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. లాస్య ఆసుపత్రిలో ఉన్నప్పటికీ రాజశేఖర్ హాస్పిటల్ కు రాకపోవడంతో ఆందోళన కు గురైన అత్తమామలు అతడి కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో తన ఇంట్లోనే ట్రాన్స్ జెండర్ దీపుతో కలిసి ఉన్న రాజశేఖర్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. రూమ్ కు తాళం వేసి తదనంతరం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు రాజశేఖర్, దీపు లను స్టేషన్కు తరలించి విచారణ ప్రారంభించారు. కాగా స్థానికంగా ఈ విషయం చర్చనీయంశంగా మారింది

### తొమ్మిదవ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడి

మండపేట ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో దారుణం జరిగింది. ఆభం శుభం తెలియని చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని తీర్చిదిద్దాల్సిన గురువే మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన ఘటన వెలుగు చూసింది. నాలుగు నెలల క్రితం 9వ తరగతి విద్యార్థినిపై ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ జయరాజు లైంగిక దాడికి తెగపడ్డాడు. అత్యాచారం చేసినట్లు ఎవరికైనా చెప్పితే చంపేస్తానని బెదిరించాడు. మూడు నెలలుగా పిరియడ్స్ రావడంలేదని హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళితే వైద్యురాలు గర్భవతి అని నిర్ధారించింది. బాధితురాలి తల్లిదండ్రులు నిందితుడు జయరాజ్ పై రాయవరం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆదాయం తగ్గిందా..లెక్కలు ఏం చెబుతున్నాయ్

విజయవాడ, జూలై 29, పాలనలో ఒక్కొక్కరిది ఒక్కో విధానం. కొందరు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలని చూస్తారు. మరికొందరు నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నగదును అందించి.. వారిలో ఆర్థిక అభివృద్ధి పెంచాలని చూస్తారు. తద్వారా వారికి కొనుగోలు శక్తి పెరిగి పనుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని భావిస్తారు. అయితే ఇందులో మొదటి అంశాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎంచుకున్నారు. రెండో మార్గాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే చంద్రబాబు ఆలోచనలు దూర దృష్టితో ఉంటాయి. భవిష్యత్తు తరాల ప్రయోజనాలు, వారికి ఉత్తమ ఉపాధితో పాటు ఉద్యోగాలు అందించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. అందులో భాగమే ఐటీ రంగం. అయితే ఇక జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను విపరీతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో డబ్బు చలామని పెంచారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచారు. అయితే ఇంత చేసిన ఏపీలో ఆర్థికాభివృద్ధి పెరగకపోవడం, ప్రభుత్వ ఆదాయం జరగకపోవడం ఆందోళన కలిగించే విషయం ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూడా ఏడాది అవుతోంది. అయితే 2025 ? 26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని జగన్ ఆరోపించారు. గణాంకాలతో సహా పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే జగన్ కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలతో సహా వెల్లడించడం విశేషం. ఇదేనా సంపద పెంచడం అంటూ జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో ఇది వైరల్ అంశంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో.. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 3.47% మాత్రమే. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అన్నీ కలిపి చూస్తే ప్రభుత్వ ఆదాయంలో మొత్తం 6.14% వృద్ధి మాత్రమే ఉంది. అదే సమయంలో రాష్ట్ర హక్కులు ఏకంగా 15.61 శాతం పెరగడం దారుణం. దీనిని ఉదహరిస్తూ చెప్పారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయం పెంపొందించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.అయితే కూటమి పెద్దలు బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చేలా ఉన్నాయి. మరోవైపు పింఛన్ల లబ్ధిదారుల కు వెయ్యి రూపాయల పెంచి అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం జరుగుతుంది. పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. అయినా సరే ప్రభుత్వానికి నేరుగా ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం ఏమిటి అనేది చర్చ. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల మీద ఆధారపడడం ఏమిటనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగులుతోంది. ఇంత పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. పెట్టుబడులు వస్తున్నాయి. కానీ పనుల రూపంలో ఆదాయం పెరగడం ఏమిటి అనేది ఒక రకమైన ప్రశ్న.అయితే చంద్రబాబుఆలోచనలన్నీ భవిష్యత్తు తరాలను ఆలోచించుకొని ఉంటాయి. అయితే ఆ ఆలోచనల ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. 1995లో అధికారం చేపట్టారు చంద్రబాబు. అప్పటినుంచి 2004 వరకు ఐటీ పరిశ్రమలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రసాయన రంగానికి ప్రోత్సాహం అందించారు. కానీ వాటి ఫలితాలు 2004 తర్వాత వచ్చాయి. అప్పటికే చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. ఆ సమయంలో అనంతపురం జిల్లాకు కియో పరిశ్రమలను తెప్పించారు. కానీ ఆ పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించింది 2019 తర్వాత. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా అప్పటినుంచి ప్రారంభం అయింది. అంటే ముందు ప్రభుత్వాలు చేసిన ఫలితాలు తర్వాత ప్రభుత్వాలు అనుభవిస్తాయన్నమాట. అయితే ఈ విషయంలో చంద్రబాబు ముందు చూపు.. తరువాత ప్రభుత్వాలకు ఎంతో మేలు చేశాయి.ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండడం వాస్తవం. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం వస్తుండడం నిజం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం కూడా అంతే వాస్తవం. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కావడం కూడా నిజం. అయితే ఇవి సన్నాహాల్లో మాత్రమే ఉన్నాయి. ఇంకా పూర్తిస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన మరుక్షణం నుంచి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. నిర్మాణ రంగంలో ఉత్పత్తులపై వచ్చే పన్నులు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు సీఎం చంద్రబాబు. అక్కడ స్థిరపడిన చాలామంది ప్రవాస ఆంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అయితే అలా ఒప్పుకున్న వెంటనే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. పెట్టుబడులు పెట్టి ఉత్పత్తులు ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అయితే ఇప్పుడు ఏపీ ఆర్థిక పరిస్థితి మరింతగా ముందుకు కదలక పోవడానికి ఆదాయం సమకూరకపోవడమే కారణం. కానీ జగన్మోహన్ రెడ్డి సైతం అభివృద్ధి పనులు చేపట్టలేదు. పరిశ్రమలను తెప్పించలేదు. కానీ ముందు ప్రభుత్వం చేసిన పనులు ఫలితాలు.. తరువాత ప్రభుత్వంగా జగన్ దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జగన్ సర్కార్ చర్యలు పుణ్యమా అని ప్రస్తుత ప్రభుత్వానికి ఆదాయం తగ్గినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కోట్ల దుర్వినియోగం..

ఒంగోలు, జూలై 29, ఆడుదాం ఆంధ్రా క్రీడా కార్యక్రమంపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ నివేదిక ఆగస్టు మొదటి వారం నాటికి రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్లే అవకాశం ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అట్టడుగు స్థాయి క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో అవినీతి, నాణ్యత లేని సరఫరాలు, ప్రజా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.ఈ కార్యక్రమం డిసెంబర్ 15, 2023, ఫిబ్రవరి 3, 2024 మధ్య నిర్వహించారు. వార్డు నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతను క్రీడా పోటీల ద్వారా నిమగ్నం చేయడానికి రూపొందించారు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ఆటగాళ్ళు, అసోసియేషన్ సభ్యుల నుండి ఫిర్యాదులు వెలువడటం ప్రారంభించడంతో వివాదం మె?దలైంది. నాణ్యత లేని కొనుగోళ్లు, స్పోర్ట్స్ కిట్‌లను సక్రమంగా పంపిణీ చేయకపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి.ఈ పథకం కింద అందించిన క్రికెట్ బ్యాట్‌లు, షటిల్ రాకెట్లు, బంతులు, టీ షర్టులు చాలా తక్కువ నాణ్యతతో ఉన్నాయని, అవి ఒకే ఒక్క ఆట తర్వాత నిరుపయోగంగా మారాయని పలువురు ఆటగాళ్లు విజిలెన్స్ అధికారులకు చెప్పినట్లు సమాచారం.వైసీపీ పాలనలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్థిక అవకతవకలు జరిగాయని అనేక మంది ఆటగాళు పేర్కొన్నారు. ఆ ఫిర్యాదులో మాజీ క్రీడా మంత్రి ఆర్కే రోజా, మాజీ శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిలపై ప్రత్యేకంగా ఆరోపణలు వచ్చాయి. దీంతో క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొనసాగుతున్న విజిలెన్స్ విచారణతో పాటు స్వతంత్ర శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారుజిల్లా స్థాయిలో పూర్తయిన విజిలెన్స్ విచారణ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో జరుగుతోందని శాప్ ఛైర్మన్ ఎ.రవి నాయుడు ధృవీకరించారు. ఆగస్టు 10 నాటికి తుది నివేదిక అందిస్తారని, రూ.60?65 కోట్ల దుర్వినియోగం బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు.మిగిలిపోయిన స్పోర్ట్స్ కిట్‌లు ఏమయ్యాయో కూడా దర్యాప్తు అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ కిట్‌లను కార్యక్రమం తర్వాత ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సి ఉంది. కానీ చాలా మందికి అవి అందలేదని తెలుస్తోంది. విజేతల ఎంపిక సమయంలో రాజకీయ జోక్యం జరిగిందని, చివరి రౌండ్లలో వైసీపీ అనుబంధంగా ఉన్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఆగస్టులో విజిలెన్స్ నివేదికలో ఏముంటుందో చూడాలి.

# 21 మందికి స్ట్రైయిట్ వార్నింగ్

విజయవాడ, జూలై 29, మీరు బాగా పనిచేస్తే..పార్టీకి మేలు. మీ పొలిటికల్ ఫ్యూచర్ బాగుంటుంది. మళ్లీ మళ్లీ గెలిచి అసెంబ్లీకి రావొచ్చు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతామంటే మీ ఇష్టం. అంటూ ఎమ్మెల్యేలకు పదే పదే వార్నింగ్ ఇస్తూ వస్తున్నారు సీఎం చంద్రబాబు. ఇప్పటికే పలుసార్లు ఎమ్మెల్యేలతో భేటీ అయి..అలర్ట్ చేస్తూ..వార్నింగ్‌లు ఇస్తూ వచ్చిన చంద్రబాబు..ఇప్పుడు ఏకంగా వన్ టు వన్ మీటింగ్‌లు పెట్టుకున్నారు.ఇప్పటివరకు 21మంది ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అయిన సీఎం..ఎమ్మెల్యేల పనితీరు..వారి మీద వచ్చిన ఆరోపణలు..క్యాడర్‌కు అందుబాటులో ఉన్న తీరు..ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటిపై ఆరా తీశారట. తనకు ఉన్న ఇన్ఫర్మేషన్, గ్రౌండ్ రిపోర్ట్ ప్రకారం ఎమ్మెల్యేలకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇస్తున్నారట. ఎమ్మెల్యేల అనుకూలతలు, ప్రతికూలతలను బేరీజు వేస్తూ..పనితీరులో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సలహాలు, సూచనలు ఇస్తున్నారట.నియోజకవర్గాల వారీగా ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలపై సర్వే రిపోర్ట్ తెప్పించుకున్నారట. ఇప్పటివరకు 21 నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశాలు పూర్తయ్యాయి. రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నారు. ఒక్కో ఎమ్మెల్యేలతో దాదాపు 45 నిమిషాల పాటు సమావేశమవుతున్నారు. ఎమ్మెల్యేలు పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని సూచిస్తున్నారు. ముందుగా కాస్త వెనుకబడ్డారనుకున్న ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడుతున్నారని అంటున్నారు.బాగా పని చేస్తున్న వారిని అభినందిస్తుండటంతో పాటు..లోపాలున్న చోట మొహమాటం లేకుండా సరిదిద్దుకోవాలని చెబుతున్నారు చంద్రబాబు. కొన్ని నియోజకవర్గాల్లో అవినీతి ఆరోపణలు, పార్టీ కార్యకర్తలతో సఖ్యత లేని చోట అంతా సరి చేసుకోవాలని సూచిస్తున్నారు. కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న కొందరు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను మీడియాకు కూడా వివరిస్తున్నారు.పలువురు ఎమ్మెల్యేలకు 60 నుంచి 65 శాతం మేరకే ప్రజా సంతృప్తి ఉన్నట్లుగా రిపోర్ట్ అందడంతో వారికి స్పెషల్‌గా క్లాస్ తీసుకుంటున్నారట. ముఖ్యంగా కొత్త ఎమ్మెల్యేలకు, ఫస్ట్ టైమ్ గెలిచిన వారికి పదే పదే హితబోధ చేస్తున్నారు చంద్రబాబు. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగలొద్దని చెబుతూ వస్తున్నారు. ప్రజలు, కార్యకర్తలతో మమేకం కావాలని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి క్లాస్ తీసుకుంటూ దిశానిర్దేశం చేస్తున్నారు. తప్పవని సీరియస్ వార్నింగ్స్ ఇస్తున్నారట.ఇదే సమయంలో శాసనసభ్యులపై వస్తున్న ఆరోపణలకు సంబంధించిన వివరాలను కూడా వారి ముందు పెట్టి వివరణ తీసుకుంటున్నారట. అనవసర విషయాల జోలికి వెళ్లొద్దని, అడ్డగోలుగా బిహేవ్ చేస్తే ఎవరి విషయంలోనైనా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. గాడి తప్పినా..పార్టీ లైను క్రాస్ చేసినా యాక్షన్ తప్పదని ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది.త్వరలో మరికొందరి ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ కానున్నారు. సింగపూర్ పర్యటన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. అయితే ప్రభుత్వం ఎన్ని పథకాలు ఇస్తున్నా..సర్కార్ నడుపుతున్న పెద్దలుగా ఎంత బాగా పనిచేస్తున్నా..ఎమ్మెల్యేల పనితీరు చాలా కీలకమని భావిస్తున్నారట చంద్రబాబు. లోకల్‌గా ఎమ్మెల్యేకు మంచి పేరు లేకపోయినా..ఆయన పబ్లిక్‌లో ఉండకపోయినా..క్యాడర్ సమస్యలు పరిష్కరించకపోయినా.. తేడా కొట్టొచ్చని అంచనా వేస్తున్నారట. అందుకే ముందుగానే అలర్ట్ అయి ఎమ్మెల్యేలను సెట్‌రైట్ చేసే పనిలో పడ్డారట చంద్రబాబుఇప్పుడు కూడా ఎంత అలర్ట్ చేయాలో అంత అలర్ట్ చేస్తున్నామ్. ఏం సహకారం కావాలో చెప్పండి చేస్తామంటున్నామ్. అయినా కూడా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా తిరుగుతామంటే ఇక మీ ఇష్టం. మంచి మార్కులు రాకపోతే టికెట్ కట్ చేయడానికి కూడా వెనకాడబోనని..ఇదే ఫైనల్ వార్నింగ్ చెప్తున్నారట. ఇప్పటికీ మించిపోయిందేమి లేదంటున్న బాబు..పద్ధతి మార్చుకుని బాగా పనిచేయండి..మంచి ఫ్యూచర్ ఉంటదని భరోసా ఇస్తున్నారట. బాబు హితబోధతో అయినా ఎమ్మెల్యేల తీరులో మార్పు వస్తుందా లేదా అనేది చూడాలి.

# 11 రోజుల పాటు దసరా

విజయవాడ, జూలై 29, విజయవాడ కనకదుర్గ దేవస్థానంలో దసరా ఉత్సవాలు–2025కు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది దేవస్థానం. పోస్టర్ తోపాటు నవరాత్రుల ఏయే రోజు ఏ కార్యక్రమాలు చేపడతారు అనే వివరాలను వెల్లడించింది. అయితే ఈసారి 11 రోజులపాటు దసరా ఉత్సవాలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అమ్మవారిని ఆయా రోజుల్లో లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు. అందుకు తగ్గట్టుగా ఆలయ సిబ్బంది రెండునెలలు ముందుగానే ఏర్పాట్లు నిమగ్నం అవుతుంది. తాజాగా బెజవాడ కనకదుర్గ ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 22 దసరా మహోత్సవాలు మొదలుకానున్నాయి. అక్టోబర్ రెండు వరకు కంటిన్యూ జరుగుతున్నాయి. ఈ ఏడాది 11 రోజుల పాటు ఈ మహోత్సవాలు జరగనున్నాయి. అయితే అమ్మవారికి పట్టువస్త్రాలను సెప్టెంబర్ 29న సీఎం చంద్రబాబు సమర్పించనున్నారు. ఈ విషయాన్ని ఆలయ ప్రధాన పూజారి వెల్లడించారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ దుర్గమ్మ దర్శనం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆలయ ఈవో శీనా నాయక్. అక్టోబర్ 2న అనగా గురువారం విజయదశమి రోజు ఉదయం మహా పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ నదిలో తెప్పోత్సవం కార్యక్రమం జరగనుంది. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటామన్నారు. 11 రోజులు ప్రతి రోజు సాయంత్రం నగరోత్సవాలు నిర్వహించనున్నారు. . 22న శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 23న శ్రీ గాయత్రిదేవిగా, 24న శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు కనువిందు చేయనున్నారు. 25న శ్రీ కాత్యాయినిదేవి , 26న శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం దర్శనం ఇవ్వనున్నారు. 27న శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి, 28న శ్రీమహా చండీదేవి 29న మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవిగా భక్తులను కనువిందు చేయనున్నారు. 30న శ్రీ దుర్గా దేవి అలంకారం, అక్టోబర్ ఒకటిన శ్రీ మహిషాసుర మర్దిగా, రెండున అనగా విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో కనువిందు చేయనున్నారు. ఈ 11 రోజులు అమ్మవారు ఆయా రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆ సమయంలో అర్చక సభలు, వేద సభలు నిర్వహిస్తారని ఈవో తెలిపారు

## 1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్లు

విశాఖపట్టణం, జూలై 29, ఏపీలో రోడ్లకు మహర్దశ రానుంది.రూ.1,000 కోట్లతో 2,000 కి.మీ. కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మరో రూ.500 కోట్లతో రహదారులకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు.రాష్ట్రంలోని 2,000 కిలోమీటర్ల మేర రాష్ట్ర, జిల్లా రహదారులను రూ.1,000 కోట్లతో కొత్తగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి అంచనాలు, టెండర్ల ప్రక్రియను వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. మరో రూ.500 కోట్లతో రాష్ట్రంలో దెబ్బతిన్న మిగిలిన రహదారుల మరమ్మతులు వర్షాకాలంలోనూ కొనసాగించాలని... వీలున్నంత త్వరగా వీటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సచివాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు... రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు రహదారుల నిర్మాణం, మరమ్మతులపై తీవ్ర నిర్లక్ష్యం చూపడంతో అధ్వాన్నంగా తయారయ్యాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఇంకా ఎన్ని రోడ్లు మరమ్మతులు చేయాలి..? ఏవి కొత్తగా నిర్మించాలి..? నిర్వహణకు ఏ రహదారులు ఇవ్వాలి... అనేదానిపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని నిర్దేశించారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రంలో 20,000 కి.మీ. మేర రహదారులను గుంతలు లేకుండా మరమ్మతులు పూర్తి చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారుజాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర రహదారులు ఉండాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు "ప్రతీ రహదారి నిర్దేశిత ప్రమాణాలతో నిర్మించాలి. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ నుంచి కొత్త రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఏ రోడ్డు ఏ కాంట్రాక్టర్ నిర్మించారు, ఎవరు మెయింటైన్ చేస్తున్నారు.. అనే వివరాలు ఆన్‌లైన్‌లో ఉంచాలి. ప్రతీ 50 కి.మీ. చొప్పున అన్ని రహదారులపై సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రహదారుల్లో మరమ్మత్తుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అప్పగించి.. వర్షాకాలంలో రోడ్లు పాడవ్వకుండా కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.12,653 కి.మీ పొడవున రాష్ట్ర హైవేలు ఉండగా... ఇందులో 20 కి.మీ. కన్నా పొడవైన రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఆస్కారం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. 20 కి.మీ. కన్నా పొడవైన రాష్ట్ర హైవేలు మొత్తం 260 వరకు ఉన్నాయి. అంటే 10,200 కి.మీ పొడవైన రాష్ట్ర హైవేలను పీపీపీ విధానంలో చేపట్టేందుకు వీలుంది.

# కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు

## రెడ్డమ్మకు అవకాశం...

కడప, జూలై 29, కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తేలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్‌యాదవ్.చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది.గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబంటుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్‌కు కలిసి వచ్చే అంశాలు.ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది.మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్‌తో టచ్‌లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. కడప మహానాడు వేదికగా శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్.ప్రభుత్వ ఏర్పాటు అప్పుడే మాధవిరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నారు. అప్పుడు కుదరలేదు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలో మాధవిరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్‌లలో ఎవరికి అమాత్య యోగం వరించబోతుందో చూడాలి మరి.

## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్

తిరుమల,ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ మంగళవారం నాడు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. చాలా ముఖ్యమైన నిసార్ (నాసా- ఇస్రో సింథటిక్ అపార్చర్ రాడార్ ) శాటిలైట్ ను లాంచ్ చేయబోతున్నాం. ఇందులో రెండు ముఖ్యమైన పేలోడ్స్ ఉంటాయి. ఈ శాటిలైట్ ను ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారని అన్నారు. జీఎస్ఎల్వీ మార్క్–2 రాకేష్ ద్వారా ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నాం. బుధవారం ఉదయం 5.40 నిమిషాలకు ఈ ప్రయోగం జరగనుంది. భూ ఉపరితలం పరిశీలన, ఉపద్రవాల హెచ్చరికలు, అనేక రకాలుగా ఈ శాటిలైట్ ఉపయోగపడనుంది. 12 రోజుల్లో భూమి మొత్తము చుట్టేస్తుంది. శాటిలైట్ ద్వారా వచ్చే డేటా ను గ్లోబల్ కమ్యూనిటీ వెల్ఫేర్ కు ఉపయోగపడుతుందని వెల్లడించారు.

## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్

తిరుమలఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. తరువాత మంత్రి మాట్లాడుతూ సింగపూర్ లో ఏపీ బ్రాండ్ ను పెంచే ప్రయత్నం చేస్తున్న సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం కావాలి. వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినింది. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు భయపడ్డారని అన్నారు.పారిశ్రామిక వేత్తలు రాష్ట్ర అభివృద్ధికి తోత్పడుతాం అంటే పూర్తిగా మద్దతు ఇస్తాం అనే ప్రయాణం సీఎం చేస్తున్నారు. 2 తేదీ గండికోటను కేంద్ర నిధులతో పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చూడతం. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో సంబంధించిన పర్యాటక ప్రాంతాలపై సమీక్ష తిరుపతి వేదికగా నిర్వహిస్తాం. తిరుపతి, శ్రీశైలం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు, ఎకో టూరిజం, వెల్నెస్ టూరిజం, అడ్వెంచర్స్ టూరిజం, వాటర్ స్పోర్ట్స్ టూరిజం ఏర్పాటు చేసి రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# పుచ్చకాయ తిన్న వెంటనే ఈ పదార్థాలు తింటే అంతే సంగతులు.. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!



వేసవి వచ్చిందంటే చాలు... దాహార్తిని తీర్చే చల్లని పుచ్చకాయ గుర్తొస్తుంది. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి, శరీరాన్ని హైడ్రేట్ చేసుకోవడానికి పుచ్చకాయ ఒక అద్భుతమైన వరం. రుచికరంగా ఉండటమే కాదు, ఈ పండులో నీటి శాతం దాదాపు 92% వరకు ఉంటుంది. విటమిన్లు ం, అ, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలకు ఇది మంచి వనరు. గుండె ఆరోగ్యానికి, చర్మ సౌందర్యానికి, కంటి చూపుకు కూడా పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది మంచి ఎంపిక. అయితే, ఇంత ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని అనారోగ్య సమస్యలు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, పుచ్చకాయ తిన్న వెంటనే కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ దెబ్బతిని, కడుపు సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమయ్యే పండు. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే ఇతర పదార్థాలతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ తిన్న వెంటనే ఏమేమి తినకూడదంటే: నీళ్లు తాగడం: పుచ్చకాయలో ఇప్పటికే నీటి శాతం చాలా ఎక్కువ. దీన్ని తిన్న వెంటనే మళ్ళీ నీళు తాగడం వల్ల కడుపులో నీటి నిల్వ మరింత పెరిగి, జీర్ణ ఎంజైమ్స్ పలుచబడిపోతాయి. దీనివల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి, పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల వరకు నీళ్లు తాగడం మానుకోవాలి. పాల ఉత్పత్తులు: పుచ్చకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. పాల పదార్థాలు, పుచ్చకాయ కలిసినప్పుడు కడుపులో రసాయన ప్రతిస్పందన జరిగి, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు లేదా లూజ్ మోషన్స్ వంటి సమస్యలు రావొచ్చు. అందుకే పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట లేదా రెండు గంటల వ్యవధి ఇచ్చి పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది. ఖీవఇనీఎఎవనిటవట రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు"ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలు: పప్పులు, మాంసం, చేపలు వంటి ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. పుచ్చకాయ త్వరగా జీర్ణమై, కడుపులో నుంచి ముందుకు కదలడానికి సిద్ధంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో నెమ్మదిగా జీర్ణమయ్యే ప్రోటీన్ ఫుడ్స్ తీసుకుంటే, పుచ్చకాయ జీర్ణ క్రియకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది కడుపులో అజీర్ణం, పులియడం), గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. జిడ్డుగా ఉండే ఆహారాలు: వేపుళ్ళు, ఫ్రైడ్ ఫుడ్స్, మిఠాయిలు వంటి జిడ్డుగా ఉండే లేదా కొవ్వు అధికంగా ఉండే పదార్థాలు కూడా పుచ్చకాయ తిన్న వెంటనే తీసుకోకూడదు. కొవ్వు పదార్థాలు చాలా నెమ్మదిగా జీర్ణమవుతాయి. పుచ్చకాయ త్వరగా జీర్ణమయ్యే ప్రయత్నంలో ఉండగా, ఈ కొవ్వు పదార్థాలు జీర్ణ వ్యవస్థను మరింత నెమ్మదిస్తాయి. దీనివల్ల కడుపులో భారంగా అనిపించడం, అజీర్ణం, అసౌకర్యం వంటివి కలుగుతాయి. ఇతర పండ్లు: చాలామంది పండ్లను కలిపి తినడం చేస్తుంటారు. అయితే, పుచ్చకాయను ఎప్పుడూ విడిగా తీసుకోవడం ఉత్తమం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పుల్లగా ఉండే పండ్లు లేదా త్వరగా జీర్ణమయ్యే ఇతర పండ్లతో కలిపి వెంటనే తినకూడదు. వివిధ పండ్లు వేర్వేరు సమయాల్లో, వేర్వేరు రేట్లలో జీర్ణమవుతాయి. పుచ్చకాయ చాలా త్వరగా జీర్ణమవుతుంది. దీన్ని నెమ్మదిగా జీర్ణమయ్యే లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి తీసుకున్నప్పుడు కడుపులో పులియబెట్టే ప్రక్రియ జరిగి, గ్యాస్, కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు రావొచ్చు. పండ్లు తినేటప్పుడు ఒకే రకం పండు తినడం లేదా పుచ్చకాయ తిన్న తర్వాత కనీసం ఒక గంట వ్యవధి ఇవ్వడం ఉత్తమం. ఎంతో ఆరోగ్యకరమైన పుచ్చకాయను కూడా సరైన పద్ధతిలో తినకపోతే కొన్ని ఇబ్బందులు తప్పవు. పుచ్చకాయలోని పూర్తి ప్రయోజనా లను పొందాలంటే, అది తిన్న తర్వాత కనీసం 30 నిమిషాల నుంచి ఒక గంట వరకు ఏమీ తినకుండా ఉండటం మంచిది. ఈ చిన్న జాగ్రత్త పాటించడం వల్ల మీ జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది, పుచ్చకాయలోని పోషకాలు శరీరానికి పూర్తిగా అందుతాయి. పుచ్చకాయను ఆస్వాదిస్తూనే, ఈ జాగ్ర త్తలు పాటించి ఆరోగ్యంగా ఉండండి!

# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. బార్లీ నీళ్ళతో బీపీ, షుగర్ కంట్రోల్.. ఇంకా బోలెడు బెనిఫిట్స్.. వదిలిపెట్టొద్దు! పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు సాధారణంగా



మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది. . ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు. బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

# నల్ల శనగల ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలే వదిలిపెట్టరు! ః

మన శరీర ఆరోగ్యానికి దోహదం చేసే ఆహారాలలో నల్ల శనగలు ఒకటి . నానబెట్టిన నల్లశనగలు ఒక వంద గ్రాములు కనుక మీరు తిన్నట్లయితే శక్తి పెరిగి జీర్ణవ్యవస్థ మెరుగుపడి కండరాలు బలంగా మారుతాయి. ఆ రోజంతా మంచి ఎనర్జీతో ఉత్సాహంగా ఉంటారు . అంతేకాదు మీ శరీరానికి కావలసిన అన్ని రకాల ప్రోటీన్లు ఈ నల్ల శనగలలో పుష్కలంగా ఉండటం వలన అలసట రాదు. నల్ల శనగలతో ఆరోగ్యం అధిక బరువుతో, చెడు



కొలెస్ట్రాల్ కలిగి ఇబ్బంది పడుతున్న వారికి సన్న బడటానికి, అధిక బరువుతో పాటు కొలెస్ట్రాల్ తగ్గడానికి నానబెట్టిన నల్ల శనగలు బాగా దోహదపడతాయి. మలబద్ధక నివారణకు మంచి ఉపయోగం ఉంటుంది. నల్ల శనగలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. రోజు ఒక అరకప్పు నానబెట్టిన నల్ల శనగలు ఒక వారం రోజుల పాటు క్రమం తప్పకుండా తింటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యం, బ్లడ్ షుగర్ కు నల్ల శనగలు నల్ల శనగలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మిటమిన్ బీ 6, మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉండి మెదడు మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచటం కోసం నల్ల శనగలు ఉపయోగపడుతున్నాయి. బ్లడ షుగర్ ని నియంత్రించేందుకు నల్ల శనగలు అత్యద్భుతంగా పనిచేసే మంచి ఆహారంగా చెప్పుకోవచ్చు. కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు ఉపశమనం కలుగుతుంది.. ముఖ్యంగా మల బద్దకంతో బాధపడేవారికి మంచి ఫలితాలు ఉంటాయి.. నల్ల శనగలతో ఈ లాభాలు కూడా నల్ల శనగలతో గుండెకు రక్త ప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. నరాల బలహీనత ఉన్న వారికి దివ్య ఔషధంగా ఇది ఉపయోగపడుతుంది. ఎన్నో మానసిక సమస్యలకు, నరాల బలహీనత, నరాల సమస్యలకు నల్ల శనగలు ఉపయుక్తం. నానబెట్టిన నల్ల శనగలు తింటే మంచి రిజల్ట్ వస్తుందని చెప్తున్నారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు బిగ్ షాక్.. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు శక్తికి నల్ల శనగలు శనగలు కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మంచి పోషకాలను కలిగి ఉండటం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. శనగలు చర్మ ఆరోగ్యానికే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదం చేస్తుంది. శనగలు శరీరానికి తగినంత శక్తిని ఇవ్వటానికి సహాయపడతాయి.

# ఐరన్, కాల్షియం లోపంతో బాధపడుతున్నారా.. అయితే ఈ సూపర్ ఫుడ్ ట్రై చేయండి!

మన సంప్రదాయ ఆహారంలో రాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో, రాగులను రోజూవారీ ఆహారంలో విరివిగా ఉపయోగిస్తారు. వీటిని పేద ప్రజల ఆహారంగా భావించినప్పటికీ, పోషకాల విషయంలో ఇవి ఏ మాత్రం తక్కువ కాదు. నిజానికి, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న రాగులు, నేడు ఆరోగ్య స్పృహ కలిగిన వారి ఆహారంలో ఒక భాగంగా మారుతున్నాయి. రాగులు పోషకాల గని. వీటిలో కాల్షియం, ఐరన్ మాత్రమే కాదు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు , ఇతర ఖనిజాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల రాగులలో 344 మి.గ్రా కాల్షియం ఉంటుంది. ఐరన్ 3.9 మి.గ్రా, ఫైబర్ 11 గ్రాములు , ప్రోటీన్ 7.3 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 72 గ్రాములు, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ వంటివి అధికంగా ఉంటాయి. దీనిలో బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా లభిస్తాయి. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" కాల్షియం పెంచడంలో సహాయం: రాగులు శరీరంలో కాల్షియం , ఐరన్ స్థాయిలను పెంచడానికి నిజంగానే సహాయపడతాయి. వీటిల్లో కాల్షియం చాలా ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇతర ధాన్యాలతో పోలిస్తే, రాగులలో 5 నుండి 10 రెట్లు ఎక్కువ కాల్షియం ఉంటుంది. పాలు, పాల ఉత్పత్తులు తినని వారికి రాగులు ఒక గొప్ప ప్రత్యామ్నాయం. కాల్షియం ఎముకలు , దంతాల ఆరోగ్యానికి చాలా అవసరం. పిల్లలు, వృద్ధులలో ఎముకలు బలహీనపడకుండా రాగులు సహాయపడతాయి. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులను నివారించడంలో కూడా ఉపయోగపడతాయి. కాల్షియం కండరాల సంకోచానికి కూడా అవసరం. రాగులు కండరాలు సక్రమంగా పనిచేయడానికి సహాయపడతాయి. ఐరన్ పెంపు రాగులలో ఐరన్ కూడా గణనీయమైన మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత (అనీమియా) సమస్యను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా మహిళలు , పిల్లలలో ఐరన్ లోపం సర్వసాధారణం. రాగులను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఐరన్ స్థాయిలను పెంచుకోవచ్చు. ఐరన్ శరీరంలోని కణాలకు ఆక్సిజన్ను చేరవేయడానికి అవసరం. తగినంత ఐరన్ లేకపోతే, అలసట, నీరసం వంటి సమస్యలు వస్తాయి. రాగులు ఐరన్ స్థాయిలను పెంచి, శక్తిని అందిస్తాయి. ఐరన్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతుంది. రాగులు శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?


ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆరోగ్య నిపుణులు హెచ్చరిక!" ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.




# సినిమా



# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కవగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.



# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

## లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్టుకు సిద్ధం

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు.కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

# పవన్ సార్ నన్ను నమ్మారు

## నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని





అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను.



# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు

## ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు



ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది.

# వార్ -2 ట్రైలర్ విడుదల

## అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్

జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు.

# ఉగ్రవాదులను భారత్ ఆర్మీ చంపేసింది

న్యూఢిల్లీ, జూలై 29, పహల్గాం ఉగ్రవాదులు ముగ్గురిని భారత ఆర్మీ హతం చేసిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు జరుగుతున్న ప్రత్యేక చర్చలో అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టి ప్రతీకారం తీర్చుకున్నాం అన్నారు. పహల్గాంలో 26 మంది అమాయకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన విషయాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు. ఈ నెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా పహల్గాం ఉగ్రవాదుల ఆచూకీ తెలిసింది. ఆపరేషన్ మహదేవ్ చేపట్టి ముగ్గురు ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుపెట్టిందని వివరించారు."జమ్మూకాశ్మీర్ శ్రీనగర్‌లో చేపట్టిన ఆపరేషన్ మహదేవ్‌లో భాగంగా జరిగిన ఎన్ కౌంటర్‌లో సులేమాన్, అఫ్ఘాన్, జిబ్రన్ అనే ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరికి ఆహారం సరఫరా చేసిన వారిని, ఆశ్రయం కల్పించిన వారిని ముందే అదుపులోకి తీసుకున్నాం. ఈ ఉగ్రవాదుల మృతదేహాలను శ్రీనగర్‌కు తీసుకువచ్చిన తరువాత స్వాధీనం చేసుకున్నాం. ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిందే ఆపరేషన్ మహదేవ్' అని షా సభలో వెల్లడించారు. నిందితుల వద్ద పాకిస్తాన్ చాక్లెట్లు లభించాయని, వారిది పాకిస్తానే అని స్పష్టం చేశారు."ఆపరేషన్ సిందూర్ తర్వాత, మా ఆడీఓ పాక్ డిజిఎంఓకు సమాచారం అందించిందిశిబిరాలపై దాడి చేసిందని తెలిపాం. మే 7న రాత్రి అర్ధరాత్రి 1.04 నుంచి 1.24 గంటల మధ్య ఆపరేషన్ సిందూర్ జరిగింది. హల్గామ్‌లో పర్యాటకులను హత్య చేసిన ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లోక్‌సభలో ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు కిరాతకంగా హత్యచేశాని అన్నారు అమిత్ షా. కుటుంబాల ముందే పర్యాటకుల్ని దారుణంగా చంపారు. మతం పేరు అడిగి మరీ చంపడం దారుణం అన్న అమిత్ షా? పహల్గామ్ ప్రతీకారాన్ని ధృవీకరించారు. ఆపరేషన్ మహాదేవ్‌లో భాగంగా ముగ్గురు ఉగ్రవాదులను బద్రతా బలగాలు మట్టుబట్టాయని స్పష్టం చేశారు. ఈనెల 22న సెన్సార్ల ద్వారా ఉగ్రవాదుల కదలికల్ని గుర్తించారు. బైసరన్, లిద్వన్‌లో ఒకే రకమైన ఆయుధాలను ఉగ్రవాదులు వాడినట్లు భద్రతా దళాలు గుర్తించినట్లు అమిత్‌షా తెలిపారు.ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్ర శిబిరాలను మట్టిలో కలిపేసి ప్రతీకారం తీర్చుకున్నామని అమిత్‌షా వెల్లడించారు. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించానని చెప్పారు. పహల్గామ్ దాడి ఉగ్రవాదులను హతమార్చిన ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు తెలిపారు అమిత్‌షా. ఈ నెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా గ్రవాదుల ఆచూకీ తెలిసింది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినవారిని కూడా అరెస్ట్ చేశామన్నారు హోంమంత్రి అమిత్‌షా.ఉగ్రవాదులను అంతమొందించామని చెప్పగానే విపక్షాలు ఆనందం వ్యక్తం చేస్తాయనుకున్నా. కానీ, కానీ విపక్షాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయని అమిత్‌షా విమర్శించారు. ఉగ్రవాదులు చనిపోయారన్న సంతోషం కూడా విపక్షాలకు లేదని అమిత్ షా ఆరోపించారు.ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత బలగాలు 100 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేశాయి. గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఉగ్రవాదులు వచ్చి మమ్మల్ని చంపిన తర్వాత ఏ చర్యలు తీసుకున్నట్లు కనిపించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారతదేశాన్ని రక్తసిక్తం చేసిన ఉగ్రవాదులను మోదీ హయాంలో మేం హతం చేశాం. పాక్ లోకి వెళ్లి మరీ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.భారత పౌరులను కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంటుంది. అందుకే మే 6, 7 తేదీలలో భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్' పేరుతో చారిత్రాత్మక సైనిక చర్యను చేపట్టింది. ఇది కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాదు. ఇది భారతదేశ సార్వభౌమత్వం, గుర్తింపు, దేశ పౌరుల పట్ల కేంద్ర ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో ఉగ్రవాదంపై భారత విధానానికి ఒక ప్రభావవంతమైన ప్రదర్శన" అని పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్ నిర్వహించడానికి ముందు, భారత సైన్యం ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేసింది. మాకు చాలా చాయిస్‌లు అందుబాటులో ఉన్నాయి, కాని ఉగ్రవాదులు, వారి స్థావరాలకు ఎక్కువ నష్టం కలిగించాలని నిర్ణయం తీసుకున్నాం. వఅదే సమయంలో పాకిస్తాన్ పౌరులకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేలా ఉగ్రవాద శిబిరాలను ఎంపిక చేసి నాశనం చేశాం" అని అన్నారు."భారత సైన్యం చేసిన ఈ ఖచ్చితమైన చర్యలో 9 ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ సైనిక చర్యలో 100 మందికి పైగా ఉగ్రవాదులు, వారికి శిక్షణ ఇచ్చే వారు, ఉగ్ర స్థావరాల నిర్వాహకులు మరణించారు. వీరిలో ఎక్కువ మంది జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి ప్రమాదకర ఉగ్రవాద సంస్థలకు చెందినవారు ఉన్నారు. మరోవైపు వీరికి పాకిస్తాన్ సైన్యంతో పాటు మోఎతో ప్రత్యక్ష సంబంధాలు, మద్దతు ఉన్నాయని అన్నారు.అంతకుముందు అమిత్ షా ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ ఆపరేషన్ మహదేవ్ గురించి వివరించారు. "ఆపరేషన్ మహాదేవ్ సులేమాన్ అలియాస్ ఫైజల్, అఫ్ఘాన్, జిబ్రన్ అనే ముగ్గురు ఉగ్రవాదులను భారత సైన్యం, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్లో మట్టుపెట్టారు. సులేమాన్ లష్కరే తోయిబాకు చెందిన ఎ-కేటగిరీ కమాండర్. అఫ్ఘాన్, జిబ్రన్‌లు సైతం లష్కరే తోయిబాకు చెందిన ఎ-కేటగిరీకి చెందిన ఉగ్రవాదులు. బైసరన్ లోయ పహల్గాంలో కాల్పులు జరిపి అమాయక పౌరులను హతమార్చిన ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు" అని ఆయన పేర్కొన్నారు.

## హోంమంత్రి అమిత్ షా వైఫల్యంవల్లే పహల్గాం ఉగ్రదాడి : గౌరవ్ గొగోయ్




న్యూఢిల్లీ: ఞంద్ర హోంమంత్రి అమిత్‌షా పై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ ( మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. పహల్గాం ఉగ్రదాడి పై మంగళవారం లోక్‌సభలో గంటన్నరపాటు మాట్లాడిన హోంమంత్రి.. తన హోంశాఖ వైఫల్యం గురించిగానీ, దాడి ఘటనకు నైతిక బాధ్యత వహిస్తున్నాననిగానీ ఒక్క మాట కూడా మాట్లడకపోవడం దురదృష్టకరమని అన్నారు.జమ్ముకశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా ధైర్యంగా నిజం ఒప్పుకున్నారని గౌరవ్ గొగోయ్ పొగిడారు. భద్రతా వైఫల్యంవల్లే పహల్గాంలో ఉగ్రవాదుల దాడి జరిగిందని మనోజ్ సిన్హా పశ్చాత్తాపం వ్యక్తం చేశారని గొగోయ్ చెప్పారు. పండిట్ నెహ్రూ కారణంగానో, యూపీఏ కారణంగానో, రాహుల్‌గాంధీ కారణంగానో, రాజీవ్‌గాంధీ కారణంగానో పహల్గాం ఉగ్రదాడి జరగలేదని, ఆ దాడి కచ్చితంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా వైఫల్యం వల్లే జరిగిందని గొగోయ్ ఆరోపించారు.

## ఉపాధ్యాయ లోకానికి మార్గదర్శి హరి సింగ్ రాథోడ్ : ఎంఈఓ విట్టల్

చిలిపిచెడ్, జూలై 29 : చిలిపిచెడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూర్ ప్రధానోపాధ్యాయుడికి పదవీ విరమణ అభినందన సభ నిర్వహించడం జరిగిందని మండల ఎంఈఓ విట్టల్ తెలిపారు. మంగళవారం ఎంఈఓ విట్టల్ మాట్లాడుతూ? చందూరు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గెజిటెడ్ హెచ్ఎం హరి సింగ్ రాథోడ్ విద్యా రంగంలో 36సంవత్సరాలు ప్రశంసనీయమైన సేవలను అందించిన తర్వాత ఈ రోజు పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక వీడ్కోలు పలికారు. ఆయన పదవీ విరమణ చండూర్ పాఠశాల లో ఒక శకం ముగింపును సూచిస్తుందన్నారు, అక్కడ ఆయన మార్గదర్శక శక్తిగా, స్ఫూర్తిదాయక నాయకుడిగా, చాలా మందికి మార్గదర్శకుడిగా ఉన్నారు. 2023 ఈ పాఠశాలలో చేరిన హరి సింగ్ విద్యార్థుల విద్యా, నైతిక వృద్ధికి తనను తాను అంకితం చేసుకున్నారు. ఆయన నాయకత్వంలో, పాఠశాల అనేక మైలురాళ్లను సాధించింది, వాటిలో లయన్స్ అవార్డులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఎన్నో రావడం జరిగిందన్నారు.పాఠశాల ప్రాంగణంలో సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రముఖుల సమక్షంలో ఈ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భావోద్వేగ ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సన్మాన కార్యక్రమం జరిగింది. సిబ్బంది, విద్యార్థులు జ్ఞాపికలు, హృదయపూర్వక శుభాకాంక్షలతో తమ కృతజ్ఞతలు తెలిపారు. తన ప్రసంగంలో హరి సింగ్ తన సహోద్యోగులకు, విద్యార్థులకుచ సమాజానికి వారి నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన తన ప్రయాణంలోని జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులు శ్రేష్ఠత, క్రమశిక్షణ కోసం కృషి చేయడం కొనసాగించాలని కోరారు.హరి సింగ్ పదవీ విరమణ జ్ఞానం, అంకితభావం, అవిశ్రాంత సేవ వారసత్వాన్ని మిగిల్చింది. ఆయనను సమర్థుడైన నిర్వాహకుడిగా మాత్రమే కాకుండా, ఎల్లప్పుడూ విద్యార్థులను ముందు ఉంచే దయగల విద్యావేత్తగా కూడా గుర్తుంచుకుంటారని మండల ఎంఈవో విట్టల్ తెలియజేశారు. ఆయనకు ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన, సంతృప్తికరమైన పదవీ విరమణ జీవితాన్ని తామంతా కోరుకుంటున్నామని మండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలోమండలంలోని వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఎరువులు, యూరియా కొరత లేదు..

రైతులకు సరిపడే నిల్వలు ఉన్నాయి..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం.1077 లకు కాల్ చేయాలి

యూరియా అక్రమ రవాణా జరగకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాం.

సింగరేణి మండలం కారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువుల విక్రయ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం: జూలై 29, జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.సింగరేణి మండలం, కారేపల్లి లోని విశాల సహకార పరపతి సంఘం ఫెర్టిలైజర్స్ సేల్ పాయింట్ కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములను లెక్క చూశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని తెలిపారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు కావాలసిన దానికంటే ఎక్కువగా యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాకి కావల్సిన యూరియాను డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం, ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో మాట్లాడి సరఫరా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు, ఎరువులు ప్రక్కదోవ కాకుండా గట్టిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు.ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయవచ్చున్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

## అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తా

- మౌలిక సదుపాయాల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదు..

- హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు..

నాగుల పంచమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు పంపిణి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.

ముఖ్య నేతలతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం..

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉదయం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20, 21 వార్డులు హనుమాన్ నగర్, శాంతినగర్ తదితర వార్డులల్లో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే జీఎస్సార్ పర్యటించి స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వారి సమస్యలతో కూడిన దరఖాస్తులను ఎమ్మెల్యే కు ఇవ్వగా, వారి సమస్యలను వింటూ కాలనీల్లో కలియతిరిగారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని ఎమ్మెల్యే అన్నారు. కాలనీలల్లో ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా, కాలనీలో నెలకొన్న విద్యుత్, పారిశుధ్య సమస్యలను అధిగమించేందుకు మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఓసీ - 2 తో ఇళ్ల గోడలకు పగుళ్లు ఏర్పడి పలువురి ఇళ్లు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారికి వెంటనే పరిష్కార మార్గం చూపాలని సింగరేణి జీఎం, ప్రాజెక్టు ఆఫీసర్ కు ఎమ్మెల్యే సూచించారు.నాగుల పంచమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్...మహిళలు అత్యంత పవిత్రంగా కొలిచే నాగుల పంచమి ఈరోజు. ఈ పర్వదినం సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా నాగదేవత ఆలయాలు, పుట్టల వద్ద మహిళలు పాలుపోయడానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాగా, భూపాలపల్లి లోని హనుమాన్ ఆలయం లో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగదేవత విగ్రహానికి పాలు పోశారు. ఆ నాగేంద్రుడి దివ్యమైన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రార్థించారు.

## రా అంటే మళ్లీ బీజేపీలో చేరుతా.. రాజా సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు



గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిన్న మొన్నటి దాకా మళ్లీ బీజేపీలో చేరేదే లేదని కుండబద్ధలు కొట్టిన రాజా సింగ్.. ఇప్పుడు మళ్లీ బీజేపీలో చేరేందుకు సిద్ధమేనని స్పష్టం చేశారు. బీజేపీ పెద్దలు పిలిస్తే మళ్లీ పార్టీలో చేరతానని అన్నారు. వేరే పార్టీలో చేరనని.. తనకు వేరే పార్టీలు సెట్ అవ్వవని చెప్పారు.తన వల్ల కొన్ని తప్పులు జరిగాయి.. సోషల్‌మీడియా ద్వారా మరికొన్ని తప్పుడు ప్రచారాలు చేశారని రాజా సింగ్ తెలిపారు. పార్టీలో మిత్రులతో పాటు శత్రువులు కూడా ఉంటారని.. వాళ్లే రాజా సింగ్ లీక్ ఇస్తున్నారని ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. అందుకే తనను బీజేపీ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. పెన్‌డ్రైవ్‌లో తన మీద ఫిర్యాదులు పంపించారని రాజా సింగ్ తెలిపారు. ఫిర్యాదులు, సోషల్‌మీడియా వార్తలతోనే తన రాజీనామాను బీజేపీ పెద్దలు ఆమోదించారని వివరించారు. పెద్దలు పిలిస్తే ఢిల్లీకి వెళ్లి జరిగిందంతా వివరిస్తానని అన్నారు.మా పెద్దలు పిలిస్తే ఢిల్లీకి వెళ్లి జరిగింది అంతా చెబుతానని రాజా సింగ్ అన్నారు. చాలామంది పార్టీని ఎందుకు విడిచి వెళ్లారు.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు అవమానాలు ఎందుకు భరిస్తున్నారు.. ఇవన్నీ వివరిస్తానని తెలిపారు. ఇవాళ కాకపోతే, రేపు అయినా పిలుస్తారని అనుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక గోషామహల్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక రాదని ఆయన తెలిపారు. తాను పార్టీకి మాత్రమే రాజీనామా చేశానని.. ఎమ్మెల్యే పదవికి కాదని స్పష్టం చేశారు. ఇంకో మూడేళ్ల పాటు తాను ఎమ్మెల్యేగానే ఉంటానని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పలువురు కాంగ్రెస్‌లో చేరారని.. అక్కడ ఉప ఎన్నిక రానిది గోషామహల్‌లో ఎందుకొస్తుందని ఆయన ప్రశ్నించారు.

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చ.. లోక్‌సభలో నవ్వులు పూయించిన ఎంపీ హనుమాన్ బెనివాల్

న్యూఢిల్లీ: రాష్ట్రీయ లోకతాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెనివాల్(లోక్‌సభలో నవ్వులు పూయించారు. వాడివేడిగా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరుగుతున్న సమయంలో ఆయన తన సెటైర్లతో ఆకట్టుకున్నారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇండియాకు పాకిస్థాన్ భార్య అయ్యిందని, ప్రభుత్వం ఆమెను ఇంటికి తీసుకురావాలని ఆయన వ్యంగ్యంగా మాట్లాడారు. సిందూర్ అని ఎందుకు పేరు పెట్టారో తెలియదు, కానీ, పాకిస్థాన్‌కు ఇండియా సిందూరం పెట్టినట్లుగా ఉందని, హిందువుల నమ్మకం ప్రకారం భారతీయ మహిళలు తన భర్తను సిందూరంగా భావిస్తారని, పాకిస్థాన్‌కు భారత్ సిందూరం పెట్టిందని, అందుకే ఇండియాకు పాకిస్థాన్ భార్యగా మారిందని, ఇప్పుడు కేవలం వధువు అప్పగింతలు మాత్రమే మిగిలి ఉన్నట్లు ఎంపీ బెనివాల్ పంచ్ వేశారు. వెళ్లి పాకిస్థాన్‌కు ఇంటికి తీసుకురావాలని ఆయన డైలాగ్ విసిరారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.ఆయన దగ్గర కూర్చున్న ఎంపీలు కూడా నవ్వును ఆపుకోలేకపోయారు. చాలా సీరియస్‌గా డిస్కషన్ జరుగుతున్న సమయంలో ఎంపీ బెనివాల్ వేసిన సెటైర్‌తో అన్ని పార్టీల సభ్యులు కాసేపు నవ్వుకున్నారు. ఓ దశలో తొందరగా ప్రసంగాన్ని ముగించుకోవాలని ఓ ఎంపీ అరవడంతో.. ఆయన వైపు చూస్తూ మీరు అరగంట మాట్లాడారు, నన్ను అప్పుడే ముగించేయమంటారా అని అన్నారు. అదే సమయంలో ప్యానల్ స్పీకర్ బజర్ బెల్ కొట్టడంతో మళ్లీ పంచ్ విసిరారు. అయిపోయిందా అంటూ వ్యంగ్యంగా రియాక్ట్ అయ్యారు. దీంతో మళ్లీ ఎంపీలు అందరూ నవ్వుకున్నారు.వాస్తవానికి రాత్రి పదిన్నర సమయంలో ఆయన మాట్లాడారు. కానీ ఇప్పుడు ఉదయం పదిన్నర అయ్యిందని, తన వ్యాఖ్యలు ఏవీ న్యూస్‌పేపర్లలో రావు అని, కేవలం సోషల్ మీడియాలో మాత్రమే మ్యానేజ్ చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. దీంతో మరోసారి సభలో ఉన్న ఎంపీలు నవ్వుకున్నారు. సింధూర్ అని ఎందుకు పేరు పెట్టారో ప్రధాని చెప్పాలని ఆయన కోరారు. అగ్నివీర్ పథకంతో సైనికుల్లో మనోధైర్యం సన్నగిల్లిందన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో మరోసారి క్లౌడ్‌బరస్ట్.. ముగ్గురు మృతి.. కొట్టుకుపోయిన వాహనాలు

హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను మరోసారి భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. మండి జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా సంభవించిన వరదలు విధ్వంసం సృష్టించాయి. తాజా విపత్తులో ముగ్గురు మరణించినట్లు అధికారులు తెలిపారు. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు.ఈ వరదలకు అనేక వాహనాలు కొట్టుకుపోయాయి. మరికొన్ని బురదమట్టిలో కూరుకుపోయాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ వర్షాలకు బియాస్, సుకేటి, సకోడి నదులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. భారీ వర్షం కారణంగా మండి జిల్లాలోని సదర్ ప్రాంతంలో విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్యాలెస్ కాలనీ, జోనల్ హాస్పిటల్ సహా పలు ప్రదేశాల్లో వర్షం విధ్వంసం సృష్టించింది. పోలీసు శాఖ, ఎన్డీఆర్ఎఫ్, హోమ్ గార్డ్, అగ్నిమాపక శాఖ అధికారులు రక్షణ, సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ వర్షాలకు పలు రహదారులను అధికారులు మూసివేశారు.




# గొంచాల గ్రామంలోమంచినీటి ట్యాంక్ ప్రారంభం



కాకినాడ(విజయసారథి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం గొంచాల గ్రామంలో మంగళవారం సాయంత్రం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి అధ్యక్షుడు తుమ్మల బాబు ఆధ్వర్యంలో 33 లక్షల రూపాయలతో 40 వేల లీటర్ల ఓవర్ హెడట్యాంకును శిలాఫలం ఆవిష్కరించి ప్రారంభించారు. ముందుగా మంచినీటిని కుళాయి నీరు వదిలి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేరాజప్ప గ్రామంలో సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత వైసిపి ప్రభుత్వం చేయలేని పనులన్నీ కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు .అర్హులైన పేద వారిని గుర్తించి వారికి గ్రామ సమీపంలోఇళ్ల స్థలంలో ఇచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయలరంగనాథ్, గ్రామ సర్పంచ్ సోడిశెట్టి వెంకటరమణ, టిడిపి నాయకులు ముమ్మిడి సూరిబాబు ,పేర్నిడి కామరాజు, గొల్లపల్లి సర్వేశ్వరరావు, నూనెరామారావు అధిక సంఖ్యలోకూటమి నాయకులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు సృష్టించిన రాఘవేంద్ర స్వామి హుండీ లెక్కింపు




మంత్రాలయం(విజయసారథి): మంగళవారం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి హుండీ లెక్కింపు జరిగింది. ఈ సందర్భంగా మఠం మేనేజర్ శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు. హుండీ – జూలై – 2025. (35 రోజులు) మంగళవారం తెరవబడింది. కరెన్సీ రూ. 5,30,92,555/–. నాణేలు రూ. 15,14,000/–. మొత్తం రూ. 5,46,06,555/– బంగారం 127 గ్రాములు, వెండి 1820 గ్రాములు. లెక్కింపు పూర్తయింది అని తెలిపారు.

# మెరుగైన భవిష్యత్తుకు సహకార సంఘాలు పునాది లాంటివి

## సహకార సంఘాల ద్వారా అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలి

## జెసి సి.విష్ణు చరణ్

నంద్యాల(విజయసారథి):మెరుగైన భవిష్యత్తు నిర్మించడానికి సహకార సంఘాలు పునాది లాంటివని జిల్లాలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని విసి హాల్ నందు జిల్లా కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 56 కో–ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయన్నారు.సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రతి గ్రామానికి సొసైటీ సేవలు అందించాలన్నారు. ఇందులో ముఖ్యంగా నాబార్డు, డిసిసిబి లు ఫైనాన్షియల్ గా సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.మల్టీపర్పస్ ఫెసిలిటీస్ సెంటర్ గోడౌన్స్ రైతుల అవసరం మేరకు ఇవ్వాలన్నారు.జిల్లాలో పండిస్తున్న పంటలకు అనవసరంగా యూరియా వాడకూడదని యూరియా ఎక్కువగా వాడటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఒక ఎకరాకు రెండు బ్యాగులు మాత్రమే యూరియా వాడాలని అధిక మోతాదులో యూరియా వాడినట్లయితే పంట దిగుబడి తగ్గిపోయి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, నాబార్డు డిడిఎం కార్తికేయ, డిసిసిబి శివలీల, జెడి ఫిషరీస్, జెడి పశుసంవర్ధక శాఖ, తదితరులు పాల్గొన్నారు.



# ఫోస్టర్ అడాప్షన్ గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ -శుభం బన్సల్, సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతి(విజయసారథి):ఫోస్టర్ అడాప్షన్ గోడ పత్రికలు విడుదల చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలల హక్కులను పరిరక్షిస్తూ వారికి ప్రేమ, సంరక్షణ, మరియు భద్రత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం 2023లో విడుదల చేసిన ఫోస్టర్ కేర్ మార్గదర్శకాల ప్రకారం, ప్రతి అనాథ మరియు తల్లిదండ్రులు సంరక్షణలో లేని పిల్లల సంరక్షణకు ఒక విశ్వసనీయమైన ప్రత్యామ్నాయ సంరక్షణ విధానంగా ఫోస్టర్ కేర్ (అడాప్షన్) వ్యవస్థను బలోపేతం చేయాలని ఉద్దేశించిందని అని అన్నారు. ఈ మార్గదర్శకాల్లో తాత్కాలిక సంరక్షణ, దీర్ఘకాలిక సంరక్షణ, మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తగిన రీతిలో సంరక్షణ కల్పించేందుకు సరైన విధానాలు వివరించబడ్డాయి అని తెలిపారు. ఫోస్టర్ కేర్ ద్వారా పిల్లలు సమాజంలో సజీవంగా, మానవీయ విలువలతో పెరిగే అవకాశం కలుగుతుంది. వారు సాధారణ కుటుంబ వాతావరణంలో జీవిస్తూ, విద్య, ఆరోగ్య పరిరక్షణ, మరియు మానసిక సహాయ సేవలు పొందే హక్కును పొందుతారు.ఆంధ్రప్రదేశ్లో జిల్లా బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫోస్టర్ కేర్ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు వేగవంతం చేయబడ్డాయి. అనర్హ తల్లిదండ్రులు లేదా సంరక్షణలో లేని పిల్లలను గుర్తించి, అర్హులైన కుటుంబాల వద్ద తాత్కాలికంగా లేదా దీర్ఘకాలికంగా ఉంచే ప్రక్రియను చేపడుతున్నారు. 1. ఫోస్టర్ కేర్ తల్లిదండ్రులుగా ఎవ్వరు ఉండవచ్చును?జ. శారిరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా మరియు ఆర్థికంగా సమర్థ్యంగా ఉన్న ఏ భారతీయ పౌరుడైన, అవివివాహితుడైన, వివాహితుడైన, వితంతువు అయినా లేదా విడాకులు తీసుకున్నా, ఫాస్టర్ కేర్ తల్లి దండ్రులుగా ఉండటానికి దరఖాస్తు చేసుకోవచ్చును. 35 సం. నుంచి 65 సం. మధ్య వయస్సు గల వారు ఈ పోస్టర్ అడాప్షన్ కి అర్హులు. 2. ఎటువంటి పిల్లలు ఫోస్టర్ కేర్ కు అర్హులు?జ. సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలు, సాధారణంగా ఆరు సంవత్సరాలకంటే ఎక్కువ వయసు ఉన్నవారు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లేదా కమ్యూనిటీలో నివసిస్తున్నారు. తల్లిదండ్రుల సందర్శనలు లేని పిల్లలు లేదా అనర్హులైన సంరక్షకులు ఉన్న పిల్లలు ఇందుకు అర్హులు. 3. ఎవ్వరు ఫోస్టర్ కేర్ తీసుకోవచ్చు?జ. ఫోస్టర్ కేర్ తల్లిదండ్రులు శారిరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా మరియు ఆర్థికంగా యోగ్యత కలిగి ఉండాలి మరియు వారికి ప్రాణాంతకమైన వ్యాధులకు గురి అయిన వారు మరియు ఏదైనా నేరపూరిత చర్యలో దోషిగా నిర్ధారించబడిన వారు అయ్యి ఉండకూడదు మరియు పిల్లల హక్కుల ఉల్లంఘన కేసులో ప్రమేయం లేదా ఆరోపణలు ఎదుర్కొని ఉండకూడదు.× భార్యాభర్తలిద్దరూ భారతీయ పౌరులుగా ఉండాలి.× కనీసం 02 సంవత్సరాల స్థిరమైన వైవాహిక సంబంధాన్ని కలిగి ఉండాలి. 4. కేరింగ్ లో ఎలా నమోదు చేసుకోవాలి?జ. కేరింగ్స్ లో ఫోస్టర్ కేర్ తీసుకునే తల్లిదండ్రులు నమోదు చేసుకోవడానికి వారు వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫారమ్ ను పురించి సంబంధిత పాత్రలను అప్లోడ్ చేయాలి. 5. స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఫోస్టర్ కేర్ మధ్య తేడా ఏమిటి?జ. స్వల్పకాలిక: ఒక సంవత్సరం కాలం ఫోస్టర్ కేర్ ఇవ్వడాన్ని స్వల్పకాలిక ఫోస్టర్ కేర్ అంటారు.దీర్ఘకాలిక: ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం, పిల్లలకి 18 సంవత్సరాలు నిండే వరకు పొడిగించడాన్నీ దీర్ఘకాలిక ఫోస్టర్ కేర్ అంటారు. 6. "ఫోస్టర్ దత్తత" అంటే ఏమిటి?జ. ఒక ఫోస్టర్ కేర్ కటుంభం, కనీసం 2 సంవత్సరాలు ఒక బిడ్డను పోషించిన తరువాత, ఆ బిడ్డ చట్టబద్ధంగా దత్తత తీసుకోవడానికి అర్హులు అయితే, ఆ బిడ్డను చట్టబద్ధంగా దత్తత ఇవ్వడం జరుగుతుంది. 7. ఒక ఫోస్టర్ కేర్ కుటుంభం తమ ఫోస్టర్ కేర్ బిడ్డను ఎప్పుడు ఫోస్టర్ దత్తత కు తీసుకోవచ్చును?జ. కనీసం 2సంవత్సరాల పాటు ఒకే బిడ్డను పెంచిన తరువాత, ఆ బిడ్డ చట్టబద్ధంగా దత్తత తీసుకోవడానికి అర్హత ఉండి, కుటుంభం మరియు బిడ్డ ఇద్దరి ఆమోదంతో ఫోస్టర్ కేర్ తీసుకొనవచ్చును.

# పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీ కోసం సన్నద్ధం కావాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం(విజయసారథి):పీ4 కార్యక్రమం కింద మార్గదర్శుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని ఎన్ఐసి భవనం హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 కార్యక్రమం, పెన్షన్ల పంపిణీ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఆయ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ4 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 18 వేలకుపైగా బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. డిపిఓ, జిల్లా పరిషత్, డిఆర్డిఏ, మైన్స్, పరిశ్రమలు, లీగల్ మెట్రాలజీ, కాలేజీ ఎడ్యుకేషన్, ఫుడ్ ఇన్స్పెక్టర్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ, డ్రగ్స్, మెప్మా, తదితర శాఖల పరిధిలో స్టేక్ హోల్డర్లకు అవగాహన కల్పించి మార్గదర్శులను గుర్తించాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకుని మార్గదర్శుల గుర్తింపులో వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఆగస్టు 1వ తేదీన పెన్షన్ల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ఒకరోజు ముందుగానే బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. సచివాలయ ఉద్యోగుల బదిలీలు అయిన నేపథ్యంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి పెట్టి ఇబ్బంది లేకుండా పెన్షన్ల పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాలను ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్ ఒ చైల్డ్ ఈకేవైసీ, తల్లికి వందనం గ్రీవెన్స్, ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు, మన మిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్, సిటిజన్ ఈకేవైసీ, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ తక్కువగా నమోదవుతోందని, పూర్తిగా నమోదయ్యేలా దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పీ సీఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఆర్డీఏ పిడి శైలజ, మైన్స్ డిడి ఆదినారాయణ, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా పరిశ్రమల శాఖ జడ్ఎం శ్రీనివాసరావు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవతను చాటుకునే వారికి పి4 గొప్ప అవకాశం..!

## మార్గదర్శుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## పేదరిక నిర్మూలనకు మార్గదర్శులవ్వండి..!

కడప(విజయసారథి):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 ఫౌండేషన్ కార్యక్రమం విధానం మానవతను చాటుకునే మార్గదర్శులకు గొప్ప అవకాశం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులోపి–4 కార్యక్రమంకు సంబంధించి జిల్లాలోని మార్గదర్శకులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మార్గదర్శులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పి4 ఫౌండేషన్ ద్వారా.. ప్రతి బంగారు కుటుంబం కూడా భవిష్యత్ మార్గదర్శిగా ఎదగగలదని ఆకాంక్షించారు. మన ఉన్నతికి ప్రతిస్థాయిలో నిస్వార్థంగా సాయం చేసిన వారు ఎంతో మంది ఉంటారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని మనం స్వచ్ఛందం గా మనకు చేతనైన సాయంను అవసరమైన కుటుంబాలకు అందిద్దామని పిలుపునిచ్చారు. పి4 ఫౌండేషన్ ద్వారా మనం మరో పది మందికి సాయం చేసే అవకాశం మనకు కలుగుతుందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా 'మార్గదర్శి– బంగారు కుటుంబాలు' పేరు తో రాష్ట్ర ప్రభుత్వం పి4 కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీ–4(పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలో మార్గదర్శులకు పి– 4 కార్యక్రమంపై అవగాహనకల్పించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పి –4 కార్యక్రమం అమలు తీరును వివరిస్తూ తద్వారా బంగారు కుటుంబాలు సాకారం ఎలా జరుగుతుందనే విషయాన్ని క్షుణ్ణంగా వివరిస్తున్నారు.మన సంపాదనలో దశమ భాగాన్ని సమాజం కోసం కార్తి చేయాలనే శాస్త్రాలు చెప్పిన ప్రకారం.. దశమ భాగాన్ని పంచలేక పోయినా 2–5 వ భాగం సమాజం కోసం ఖర్చు చేస్తే సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలం అని మార్గదర్శులను గుర్తు చేశారు. తలా పిడికెడు గుప్పిడి బియ్యం పొగుచేసి ఒక కుటుంబం ఆకలి తీర్చే పురాతన పద్దతిని ఆధారంగా చేసుకుని, పేదరిక నిర్మూలనలో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం పి4 ఫౌండేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు.మన దైనందిన జీవితంలో మన చుట్టూ ఉన్నవారికి మనకు తెలియకుండానే ఏదొక విధంగా సహాయం చేసి ఉంటామని తెలిపారు. మనం ఈ రోజు ఒక సామాజిక హోదాను, గుర్తింపును కలిగిన స్థాయిలో ఉన్నామంటే మనం ఈ స్థాయికి రావడానికి మన జీవితంలో ఒక్కరు కానీ అంతకంటే ఎక్కువ మంది స్ఫూర్తి దాతల సహాయం చేసి ఉంటారనే విషయాన్ని గుర్తు చేశారు.స్టార్ట్ అప్ కల్చర్ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 ఫౌండేషన్ అమలు కార్యక్రమం మార్గదర్శులను ఎంతో స్ఫూర్తినిస్తోందన్నారు. అందుకోసం ప్రతి గ్రామంలోని అన్ని కుటుంబాలను 360ళీ కోణంలో వారి అవసరాలను పరిశీలించి ఒక యాప్ ద్వారా ఆయా కుటుంబాల అవసరాలను సూచించడం జరిగిందన్నారు. మార్గదర్శులుగా మీకు నచ్చిన, చేయదగిన సాయాన్ని, అవసరాన్ని కోరే కుటుంబాలకు సహాయం అందించవచ్చన్నారు.జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు మార్గదర్శుల సహకారంతో బంగారు కుటుంబాలకు బంగారు భవిష్యత్తును అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శులు సహృద్భవంతో ముందుకు సాగాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసుకొని బంగారు కుటుంబాల దత్తత ఎంపిక నమోదు క్షేత్ర స్థాయిలో వేగవంతంగా పూర్తి చేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు మేరకు మార్గదర్శులను దత్తత తీసుకోవాలన్నారు.మన జిల్లాకు చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలన్నారు. ఎంపీడీవోలు, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లతో పలు పి 4 బంగారు కుటుంబాలను గుర్తించి వారి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పి4 బంగారు కుటుంబాల కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మార్గదర్శుల నుండి వారు చేస్తున్న సేవలు, వారి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించారు. కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్, సిపిఓ హాజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నెల్లూరు పర్యటనకి పోలీసుల ఆంక్షలు

నెల్లూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాలో ఈ నెల(జులై 31 గురువారం) పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనపై నెల్లూరు జిల్లా పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా జగన్ పర్యటనపై నెల్లూరు ఇన్చార్జి ఎస్పీ దామోదర్ (రాఖ ఆజీఎనీటజీతీ) ఇవాళ(మంగళవారం జులై 29) మాట్లాడారు. జగన్ పర్యటన కోసం జన సమీకరణ చేయలేదని వైసీపీ నేతలు చెప్పారని.. హెలిప్యాడ్ వద్ద పది మందికే అనుమతి ఇచ్చామని.. జైలు వద్ద ముగ్గురికి మాత్రమే అనుమతి ఉందని స్పష్టం చేశారు. జైలు వద్ద పబ్లిక్కి అనుమతి లేదని.. నిబంధనలు బ్రేక్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఇన్చార్జి ఎస్పీ దామోదర్. జగన్ పర్యటనకు ఫుల్ సెక్యూరిటీ ఇస్తున్నామని.. రోడ్ షోలకు అనుమతి లేదని.. లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవని ఇన్చార్జి ఎస్పీ దామోదర్ వార్నింగ్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి వద్దకు 100 మందికి మాత్రమే అనుమతి ఉందని క్లారిటీ ఇచ్చారు. బైక్ ర్యాలీకి అనుమతి లేదని.. ఫ్లకార్డ్స్, బ్యానర్స్ ప్రదర్శిస్తే కేసులు తప్పవని.. 30 యాక్ట్ అమల్లో ఉందని హెచ్చరించారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com